## ప్రజలకు ప్రభుత్వానికి

# వారధిలా జర్నలిస్టులు



**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 8**

సమాజంలో ఏ మారుమూల ప్రాంతంలో ఈ చిన్న సమస్య జరిగిన,ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు చేరవేసే విషయంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తూ ఉండటం ఎంతో శుభపరిణామని,జనసేన నాయ కులు కంది రవిశంకర్ అన్నారు.ఎస్సీ,ఎస్టీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో జర్నలిస్టులకు భద్రత కల్పించే దిశగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల కుటుంబాల్లో ఎన్ని సమస్యలు ఉన్నా,ఉదయాన్నే లేచి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేందుకు నిత్యం పరిగెడుతుంటారని,వారి భవిష్యత్తుకు,వారి కుటుంబ భవిష్యత్తుకు భరోసా కల్పించాల్సిన బాధ్యత తమపై ఉందని,అన్నారు.ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేయటంలో జర్నలిస్టులు కీలకంగా వ్యవహరిస్తుంటారని వారికి అండగా ఉండేందుకు 10 లక్షల రూపాయలతో ప్రమాద బీమా ఏర్పాటు చేస్తున్న కంది.రవిశంకర్ కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.పేద ప్రజలను అక్కున చేర్చుకోవడం కంది రవిశంకర్ కు ఎంతో ఇష్టమని ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ లో ఉన్న జర్నలిస్టులు కొంత మంది పేదవారు ఉన్నారని, వారందరికీ అండగా ఉంటామన్నారు. వారి పిల్లల చదువులకు అవస రమైన సాయం అందిస్తామన్నారు. జర్నలిస్టులకు కాలనీ ఏర్పాటు చేసి,సొంత ఇల్లు నిర్మించే ఏర్పాటు చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు అయిందని త్వరలోనే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. జనసేన నాయకులు కంది రవిశంకర్ మాట్లాడుతూ గత సంవ త్సరం కూడా జర్నలిస్టులకు బీమా కల్పించామని, ప్రతి యటా పూర్తిస్థాయిలో జర్నలిస్టులందరికీ 10 లక్షల ప్రమాద బీమా కల్పించే విధంగా చర్యలు తీసుకుం టానని ఆయన అన్నారు.ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షుడు రియాజ్ తో కలిసి పనిచేస్తానన్నారు. జర్నలిస్టుల కుటుంబాలను సంతోషంగా ఉండటమే నా లక్ష్యమని,జర్నలిస్టులు అంటే సమాజంలో ఎంత గౌరవం ఉందని,వారి పట్ల తాను విశ్వాసంతో గౌరవిస్తానని, వారంతా నేడు అసోసియేషన్ గా ఏర్పడడం తనకెంతో సంతోషంగా ఉందని అన్నారు. జర్నలిస్టులు,నా కుటుంబ సభ్యులతో సమానమని,ఎన్ని బాధలు ఉన్నా,ఎన్ని కష్టాలు ఉన్నా,మనసులోనే దాచుకొని ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేస్తున్న జర్నలిస్టు సోదరులకు ఏ సమస్య వచ్చిన తాను అండగా ఉండి వారి సమస్యలకు పరిష్కారం చూపుతానని అన్నారు.అందరం కలిసి ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరిద్దామని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో జర్నలిస్ట్ కాలనీ ఏర్పాటు చేసి,వారికి ఇళ్లు నిర్మించే బాధ్యత తీసుకుంటామని అన్నారు.అనంతరం జర్నలిస్టులకు ప్రమాద బీమా,లైఫ్ ఇన్సూరెన్స్ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలోఒంగోలు పార్లెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి,ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి,ఒంగోలు డీఎస్పీ శ్రీనివాస్,బీజేపీ నాయకులు బొద్దులూరీ ఆంజనేయులు,కాంగ్రెస్ పార్టీ సంతనూతలపాడు ఇన్చార్జి పాలపర్తి విజేష్ రాజు,ప్రముఖ వైద్యులు,ఐఎంఏ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మనిబాబు. ఆర్ టి డి బ్యాంక్ మేనేజర్ మస్తానయ్య పాల్గొన్నారు.





10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
గుంటూరు పల్నాడు తిరుపతి
బాపట్ల । ప్రకాశం । నెల్లూరు

# పశువైద్యశాలలో సమస్యలు

## మరుగుదొడ్లు లేని వైనం







**వలేటివారిపాలెం పెన్ పవర్ అక్టోబర్ 8**

మండలంలోని పోకూరు ప్రధాన ప్రదాన సెంటర్ వద్ద ఉన్న పశు వైద్యశాలలో సమస్యలు తిష్టవేసి కూర్చున్నాయి. పశు వైద్యశాల ఆవరణం కంపచెట్లు మొలిచాయి. ఇక్కడ లైవ్ స్టాక్ అసిస్టెంట్ తో పాటు మరో మహిళ విధులు నిర్వహిస్తున్నారు. వారు కనీస అవసరాలు తీర్చుకునేందుకు. ''మరుగుదొడ్లు' సైతం లేవు. నీటి సౌకర్యం అసలు లేదు. దీంతో వారు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇక్కడ విధులు నిర్వహించడం కష్టతరంగా మారుతోంది. పశువైద్యశాలను నిర్మించి ఏళు ్ళ గడస్తున్నా ఇప్పటివరకు మరుగుదొడ్లు నిర్మించకపోవడం ఆశ్చర్యంగా ఉంది. దీంతో ఉద్యోగులతో పాటు వివిధ సమావేశాల నిర్వహించినప్పుడు ఇక్కడకు వచ్చే మహిళా పశు పోషకులు సైతం ఇబ్బంది పడుతున్నారు. ఇది ఎవరికీ చెప్పుకోలేని సమస్య. పశువైద్యశాల భవనం సైతం వర్షం వస్తే కార్యాలయం మొత్తం తడిచిపోతుంది. పక్కనే ఉన్న భవనం సైతం శిథిలమైంది. మరో వైపున ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన సబ్ సెంటరు సైతం శిథిలమైంది. ఆ శిథిల భవనాలను తొలగించాలని ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసినా ఫలితం లేదు. ఆ శిధిలావస్థలోని భవనాల్లో విషపురుగుల సంచారం ఎక్కువగానే ఉంటుంది. ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని ఇక్కడ విధులు నిర్వహించాలంటేనే భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వం స్వచ్ఛభారత్ పేరుతో ప్రతి ఇంట్లో మరుగుదొడ్లు ఉండాలని, చెత్తాచెదారాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని ప్రచారం నిర్వహించింది. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి మహిళా ఉద్యోగుల సమస్యలను అర్థం చేసుకొని, తక్షణమే మరుగుదొడ్లు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది. వైద్యశాల ఆవరణ లో ఉన్న శిథిల భవనాలను తొలగించాలని కోరుతున్నారు.

## పల్లె పండుగ కార్యక్రమం ప్రారంభానికి చర్యలు







**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం అక్టోబర్ 8:**

గ్రామసభలలో గుర్తించిన పనులన్నింటినీ వచ్చేవారం ' పల్లె పండుగ ' కార్యక్రమంలో పూర్తిస్థాయిలో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ మంగళవారం అమరావతి సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో ప్రకాశం భవనం నుంచి ఆమె పాల్గొన్నారు. ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో చేపట్టే పనుల వివరాలను ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు. 972 పనులకు పరిపాలన అనుమతులు ఇచ్చామని, 928 పనులకు సాంకేతిక అనుమతులు లభించాయని చెప్పారు. పెండింగ్లో ఉన్న ప్రతిపాదనలకు కూడా సాంకేతిక అనుమతులు లభిస్తే వాటినీ చేపడుతామని తెలిపారు. నిర్మాణ పనులు చేపట్టడానికి ఇసుక పరంగా సమస్యలు లేవని, సిమెంటు సరఫరా సకాలంలో జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం పర్యవేక్షిస్తే జనవరి నాటికి ఈ పనులన్నీ పూర్తయ్యేలా చూస్తామని కలెక్టర్ చెప్పారు. పనులన్నీ చేపట్టడానికి సంబంధిత స్థానిక ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ఇప్పటికే ప్రణాళిక రూపొందించామని ఆమె వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో డ్వామా పి.డి. జోసఫ్ కుమార్, డిపిఓ ఉషారాణి, జెడ్పి సీఈవో చిరంజీవి, పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.



## నిత్యావసరాలకు రెక్కలు

# సామాన్యులకు కన్నీళ్లు..

**చుక్కలనంటుతున్న నిత్యావసరాలు**
**బెంబేలెత్తిస్తున్న కూరగాయల ధరలు**
**ధరలు నియంత్రించడంలో**
**కూటమి ప్రభుత్వం వైఫల్యం**

**త్రిపురాంతకం పెన్ పవర్ అక్టోబర్ 08**

రాష్ట్రంలో రోజురోజుకూ నింగినంటుతున్న నిత్యావసరాలు, కూరగాయల ధరలను చూసి సామాన్యుడు బెంబేలెత్తిపోతున్నాడు. మేలో ఉన్న ధరలతో పోలిస్తే కనీసం 30-100 శాతం మేర ధరలు పెరిగాయి.ఎంతలా అంటే.. రాష్ట్రంలో ధరలు జాతీయ సగటును మించిపోయాయి. కారణం.. 'కూటమి పార్టీలాగా'వ్యాపారులందరూ ఒక్కటయ్యారు. వరదలు, వర్షాల సాకుతో కూరగాయల వ్యాపారులు.. సుంకాలు పెరిగాయంటూ నిత్యావసరాల వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి అడ్డగోలుగా ధరలు పెంచేశారు. అయితే.. మార్కెట్ వ్యవస్థను నియంత్రించి, ధరలు అందుబాటులో ఉండేలా చూడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కష్టాలేవీ పట్టనట్టు మిన్నకుండిపోవుతుంది.

**కాటేస్తున్న కూరగాయల ధరలు...:** రిటైల్ మార్కెట్లో నాలుగు నెలల క్రితం కిలో రూ.28 ఉన్న టమోటాల ధర ప్రస్తుతం సెంచరి కొట్టింది. ప్రధాన నగరాలలో రిటైల్ మార్కెట్లో రూ. 100 నుంచి రూ.110 మధ్య పలుకుతోంది. ఇక గ్రామాలలో అయితే వ్యాపారులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. గతేడాది ఇదే సీజన్లో మహారాష్ట్రలో కురిసిన వర్షాలతో టమోటా ధరలు ఒక్కసారిగా వంద దాటిపో యాయి. ఆ సమయంలో అప్పటి వైఎస్సార్సీపీ ప్రభుత్వం రైతుల నుండి టమోటాలు సేకరించి కిలో రూ.50 చొప్పున సబ్సిడీపై వినియోగదా రులకు సరఫరా చేశారు. ప్రస్తుతం అనంత పురం, గుంటూరు, విశాఖపట్నం, ఎన్టీఆర్ జిల్లాల్లోని ఎంపిక చేసిన కొన్ని రైతుబజా ర్లలో మాత్రమే టమోటాను సబ్సిడీ పై సరఫరా చేస్తున్నారు. అది కూడా రూ.70కి పైగానే. ఇక కిలో రూ.25 ఉన్న ఉల్లి ప్రస్తుతం రూ.70-80 వరకు విక్రయిస్తున్నారు. కూరగాయలన్నీ కిలో రూ.70 పైమాటగానే ఉన్నాయి. రూ.10కు దొరికే కొత్తిమీర కట్ట సైతం నేడు రూ.60 నుండి రూ 70 మధ్య విక్రయిస్తున్నారు.కట్ట రూ.10కు దొరికే ఆకుకూర ఏదైనా సరే కట్ట రూ.15 కు విక్రయిస్తున్నారు. మొత్తం మీద రూ. 150-200 పెడితే బ్యాగ్ నిండే వచ్చే కూరగాయల కోసం ఇప్పుడు రూ.500-600 పెట్టాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు.

**మరుగుతున్న నూనె ధరలు..బీ** కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకం పెంచిందన్న సాకుతో కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యాపా రులు ఇష్టారాజ్యంగా ధరలు పెంచేస్తున్నారు. ఫలితంగా దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్రంలో వంట నూనెల ధరలూ విపరీతంగా పెరిగాయి. ప్రియా, ఫ్రీడం, రుచి ఇలా ప్రధాన బ్రాండ్ నూనెల ధరలన్నీ కిలోకి రూ.25-30 వరకు పెరిగిపోయాయి. దిగుమతి సుంకంతో సంబంధం లేని కొబ్బరి నూనె కిలోకి రూ.18, వేరుశనగ నూనెపై రూ.10, పూజాది కాలకు ఉపయోగించే నూనెలపై రూ.10 నుంచి రూ.30 చొప్పున పెంచేశారు. ప్రియా ఆయిల్స్ అయితే ఇతర బ్రాండ్ ధరల కంటే రూ.10 అదనంగా ఉన్నాయి.ఇక మేలో కిలో రూ.166.12 ఉన్న కందిపప్పు ప్రస్తుతం రూ.180-220 మధ్య ఉంది. పెసరపప్పు రూ.120.85 నుంచి రూ.139కి పెరిగింది.కూటమి ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు దాటినా కంది. పప్పు కాదు కదా కనీసం అర కిలో పంచదార కూడా సక్రమంగా ఇవ్వలేకపోతోంది. బహిరంగ మార్కెట్లో కిలోకి రూ.10-20 తగ్గించామని గొప్పలు చెబుతున్నప్పటికీ అవన్నీ నాసిరకం పప్పులే. గోధుమ పిండి సైతం కిలో రూ.45 నుంచి రూ.76కు పైగా పెరిగింది.

## నేడు సీఎం చంద్రబాబు నాయుడుతో బిఎంఆర్ భేటీ

**పలు విషయాలపై చర్చించనున్నట్లు సమాచారం.**

**కావలిపెన్ పవర్ అక్టోబర్ 8**

ప్రముఖ పారిశ్రామికవేత్త రాజకీయాల్లో ప్రజలకు సేవ చేసే మనస్తత్వం కలిగిన నాయకుడు ఎంతోమందికి అప న్న హస్తం అందించిన మాజీ రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు వైసీపీలో నుండి టిడిపిలోకి చేరారు. అనంతరం టిడిపి కార్యక్రమాల్లో అధికారికంగా పాల్గొనక పోయినప్పటికీ పార్టీలో రానున్న రాజ్యసభ ఎన్నికల్లో రాజ్యసభ సభ్యునిగా తమకు పదవిని రిజర్వ్ చేసుకున్న విషయం అందరికీ తెలిసినదే, రాజకీయాల్లో సౌమ్యునిగా పేరుందిన బిఎంఆర్ మరలా తిరిగి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని ప్రజలకు తన అభిమానులకు తెలియడంతో వారు ఎంతో సంతోషంతో ఉత్సవంతో ఉన్నట్లు సమాచారం. ఎప్పుడూ బి.ఎం.ర్ పార్టీలో రాజ్యసభ సభ్యునిగా చంద్రబాబు నాయుడు ప్రకటిస్తారని ఆయన అభిమానులు నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్రంలో ఎదురు చూస్తున్నారు. కావలి పట్టణమే కాకుండా నియోజకవర్గంలో ప్రజలకు ఎంతో సహాయక, సహకారాలు అందించినట్లు కూడా తెలిసినదే. "సూర్య" ప్రతినిధితో చరవాణిలో బిఎంఆర్ తో మాట్లాడుతూ, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో కొన్ని విషయాల మీద ప్రత్యేక భేటీ కానున్నట్లు తెలిపారు. అలాగే వైసీపీలో రాజ్యసభ సభ్యునిగా రాజీనామా చేసిన అనంతరం తెలుగుదేశం పార్టీలో చేరాని అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రి నారా లోకేష్ చంద్రబాబు నాయుడుని కలవడం జరిగిందని త్వరలోనే శుభవార్త అందుతుందని తెలిపారు.



# భూసార పరీక్ష ఫలితాలు

### ఆధారంగా ఎరువులు వాడాలి !!
### పలితంగా భూమి ఆరోగ్యం పదిలంగా వుంచుకోవచ్చు
### ఎరువుల వినియోగం కూడా తగ్గించవచ్చు
### మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి





**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 8**

భూముల భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా నాణ్యమైన ఎరువులు వాడితే మంచి దిగుబడులు వస్తాయని మండల వ్యవసాయాధికారి విజయభాస్కరరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నాడు గిద్దలూరు మండలం లో కొత్తకోట, తంబల్లపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువులు వాడాలి అని రైతులకు సూచించారు. దీని ద్వారా 10-20% ఎరువుల వినియోగం తగ్గించవచ్చని, భూమి ఆరోగ్యం పెంచుకో వచ్చని తెలిపారు. ఎరువుల లైసెన్సు పొందిన డీలర్ వద్ద మాత్రమే కొనుగోలు చేయవలెనని, గ్రామాలలో కి వచ్చి ఎవరైనా ఎవరైనా ఎరువులు అమ్మిన యెడల కొనరాదన్నారు. అటువంటి వారి మీద వ్యవసాయశాఖకు సమాచారం తెలిపితే వారిమీద చట్టపరంగా తీసుకుంటామని తెలిపారు. ఉద్యానవన శాఖాధికారి విష్ణు ప్రియ మాట్లాడుతూ బిందు , తుంపర సేద్యం నీటి ఎద్దడి ఉన్నప్పుడు బాగా ఉపయోగపడుతుందని, ప్రస్తుతం ప్రభుత్వ ద్వారా 90 శాతం రాయితీ మీద బిందు సేద్యం పరికరాలు ఇస్తున్నామని తెలిపారు. గ్రామ సభ అనంతరం గ్రామంలోని కంది, పత్తి పంటలు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి ఆ పంటలలో వచ్చు చీడ పీడలు , వాటి నివారణ చర్యలు రైతుల కు తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి శ్రీనివాస రెడ్డి, పట్టు పరిశ్రమ అధికారి వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ సహాయకులు మస్తాన్ వలి, నాగ లక్ష్మి మరియు రైతులు పాల్గొన్నారు.

## ఒంగోలు నగరంలోని ట్రాఫిక్ నియమాలు ప్రతిఒక్కరు పాటించాల్సిందే

### -శాసనసభ్యులు దామచర్ల జనార్దన్



**స్టాప్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోల్ అక్టోబర్ 8**

ఒంగోలు నగరంలో ట్రాఫిక్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, మరియు మున్సిపల్ సిబ్బంది తో కలిసి ఒంగోలు నగరంలో ట్రాఫిక్ సమస్యలు వున్న ప్రాంతాలు కర్నూల్ రోడ్డు, సుందరయ్య భవన్ రోడ్డు, అంజయ్య రోడ్డు, మంగమూరు రోడ్డు జంక్షన్ లలో పర్యటించడం జరిగినది. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ గత ప్రభుత్వం లో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా వుండేది,ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చేయాలి అన్ని కోరడం జరిగినది. డాక్టర్స్,వ్యాపారస్తులు కు, తోపుడు బండ్లు నడుపుకునే జీవించే వారికి ఏటువంటి ఇబ్బంది లేకుండా నేను చూసుకుంటాను వారికి హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, డిపార్టుమెంటు దేవానందం, ట్రాఫిక్ సీఐ పాండురంగారావు గారు తదితరులు పాల్గొన్నడం జరిగినది.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**పీసీపల్లి పెన్ పవర్ అక్టోబర్ 8**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ మచ్చా మాలకొండయ్య అన్నారు. మంగళవారం లక్ష్మక్కపల్లి పంచాయతీ లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు . ముందుగా గ్రామంలో ప్రధాన వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమల తాకిడి లేకుండా ఇంటికి చుట్టుపక్కల మురికి కాలువలు,నీళ్లు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. గ్రామాల్లో ఎవరికైనా జ్వరం, దగ్గు, జలుబు వంటి లక్షణాలు కనబడితే తక్షణమే దగ్గరలోనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరి ఉన్నారు.

## శ్రీ ఆనంద ఆశ్రమంలో ఘనంగా దేవి శరన్నవరాత్రి మహోత్సవములు ఆరవ రోజు





**దొనకొండ అక్టోబర్ 08 పెన్ పవర్**

మండల కేంద్రంలోని అంబేద్కర్ బొమ్మ సర్కిల్లో గల శ్రీ ఆనందాశ్రయంలో ఆశ్వియుజ సుద్ధ పంచమి శరన్నవరాత్రులొ భాగంగా శ్రీ ఆనందాశ్రమంలో వేం చేసియున్న శ్రీ ఈశ్వరి మహాదేవి శ్రీ లలితాంబిక దర్శనమిచ్చారు శ్రీ గోవింద మామ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు ప్రత్యేక అలంకరణలు చేశారు ఉదయం 7 గంటల నుండి పంచామృత అభిషేకాలు అమ్మవారి అష్టోత్తర శ్రీ లలిత చాలీసా సహస్రనామార్చనలు సామూహిక కుంకుమ పూజలు చేసి దీపదూప నైవేద్యాలు సమర్పించారు భజనలు చేశారుతదనంతరం మణి బాబు శర్మ తీర్థ ప్రసాదాలు అందజేయగ ఉభయ దాతలు నరసింహాయనిపాలెం ఎర్రమ రెడ్డి పిచ్చిరెడ్డి రమాదేవి దంపతులు వచ్చిన భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు రేపు మూలం నక్షత్ర సందర్భంగా ఈశ్వరమ్మ జ్ఞాన సరస్వతిగా దర్శనమిస్తుందని శ్రీ భైరవానంద స్వామి తెలియజేశారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు- సిఐ త్రిపురాంతపురం




**దొనకొండ అక్టోబర్ 08 పెన్ పవర్**

దీపావళి మరియు దసరా పండుగ నేపథ్యంలో క్రాకర్స్ క్రయవిక్రయాలపై పర్మిషన్ తప్పకుండా ఉండాలంటూ లేకుండా విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అంతేకాకుండా సైబర్ క్రైమ్ నేరస్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ త్రిపురాంతపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ హసన్ మీడియా సమావేశంలో తెలిపారు. ఇటీవల స్కూలు విద్యార్థిని విద్యార్థులకు సెలవులు ప్రకటించటంతో తల్లిదండ్రులు గుర్తుంచుకోవలసిన విషయాలను ఆయన తెలియజేస్తూ మీ పిల్లలను చెరువులు కుంటలు బావులువైపు వెళ్ళకుండా అంతేకాకుండా సరదాగా బైకులపై స్పీడ్ గా వెళ్తూ ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దంటూ పలు సూచనలు తెలియజేశారు అంతేకాకుండా ఇటీవల కాలంలో సైబర్ నేరస్థులు ఎక్కువయ్యారని ఫోన్ కాల్ ద్వారా నగదును దోచుకుంటున్నారని సిఐ అన్నారు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పలు ప్రభుత్వ శాఖల నుండి మాట్లాడుతున్నామంటూ ఫోన్ లో బెదిరింపులకు పాల్పడితే ఎటువంటి భయాందోళన చెందవద్దని వాళ్లు నకిలీ సైబర్ నేరగాలుగా గుర్తించాలని సిఐ అన్నారు ఎవరైనా సైబర్ ఫోన్ కాల్స్ ద్వారా ఇబ్బంది పెడితే మమ్మల్ని సంప్రదించండి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఎవరి మీదైనా అనుమానం ఉంటే వెంటనే పోలీసులను సంప్రదించండని ఎవరు కూడా నెగ్లెట్ చేయకుండా ముందస్తు జాగ్రత్తగా పోలీసులకు సమాచారం అందించాలని మీకు సంబంధించిన సచివాలయంలో కూడా మహిళా పోలీస్ ఉంటారని వాళ్లకైనా సమాచారం తెలియజేయాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు ఇప్పటివరకు సైబర్ నేరగాళ్లు ఎంతోమంది దగ్గర నగదు దోచుకొని ఆన్లైన్ పేమెంట్ ల ద్వారా మోసాలకు పాల్పడుతూ ఇబ్బందులు గురి చేస్తున్నారంటూ ఎవరూ కూడా నమ్మద్దని ప్రజలకి ఉద్దేశించి సర్కిల్ ఇన్స్పెక్టర్ త్రిపురాంతపురం హసన్ తెలిపారు.

## మహాలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అంకాల పరమేశ్వరి





**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 8**

మండలంలోని కమ్మలపాడు గ్రామంలో వేంచేసి ఉన్న అంకాల పరమేశ్వరి దేవస్థానంలో శరన్నవరాత్రులు ఎంతో వైభవంగా జరుగుతున్నాయి ఆలయ నిర్వాహకులు, బెల్లంకొండ విద్యాసంస్థల అధినేతలు డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో శరన్నవరాత్రుల వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహిస్తున్నారు. కాగా ఆరవ రోజైన మంగళవారం నాడు అంకాల పరమేశ్వరి దేవి మహాలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు దేవస్థానం ప్రధాన పురోహితులు ఏ వెంకటరమణ శర్మ వేదమంత్రోచ్చారణల తో పూజాది కార్యక్రమాలు నిర్వర్తించారు గొంట్ల శ్రీనివాసరావు, శ్రీ లక్ష్మి దంపతులు, గోళ్ళ సురేష్, సుమ వెల్లి దంపతులు, సాని కొమ్ము వెంకటేశ్వర రెడ్డి, విష్ణు వర్ధిని దంపతులు ఉభయ దాతలుగా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు అలాగే ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాదాలు ఏర్పాటు చేశారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం జరగకుండా బెల్లంకొండ శ్రీనివాసరావు, విజయలక్ష్మి దంపతులు ఏర్పాట్లను పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో ఎన్ దిబ్బారెడ్డి, వెల్డింగ్ షాప్ చిన్నా, కే రవి కుమార్ రెడ్డి, మద్దుల లక్ష్మీ కుమారి, సిహెచ్ శ్రీనివాసులు, జగన్మోహన్ రెడ్డి, కె మన్మోహన్ రెడ్డి తోపాటు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సోమవారం పలు ఫంక్షన్లకు హాజరైన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి







**దర్శి పెన్ పవర్ అక్టోబర్ 8**

ప్రకాశం జిల్లా దర్శి టీడీపీ ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మి సోమవారం పలు ఫంక్షన్ లకు హాజరవ్వడం జరిగింది. ముందుగా పొదిలి (మం), కుంచేపల్లి గ్రామంలో వరికుంట అనిల్ గారి వివాహ మహోత్సవంలో గొట్టిపాటి లక్ష్మి పాల్గోని వధూవరు లను ఆశీర్వదించడం జరిగింది. లక్ష్మీతో పాటు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి గారు, కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి, మడకశిరి శాసనసభ్యులు ఎం. యస్. రాజు తడితరులు పాల్గోని వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం అదేరోజు అనగా సోమవారం రాత్రి రాజంపల్లి మీదుగా క్రిష్ణాపురం గ్రామం లో నిడమానూరి వారి పంచెల బహూకరణ వేడుక లో పాల్గోని చిబబ భానుచందర్ ని ఆశీర్వదించడం జరిగింది. ఈ వేడుక లో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మండలం మరియు క్రిష్ణాపురం గ్రామం లోని వివిద హోదాల్లో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, తడితరులు పాల్గోన్నారు. ఆ తదుపరి దసరా నవరాత్రుల సందర్భంగా...ముండ్లమూరు (మం), ఈదర గ్రామం లో అష్టపద్మాల అంకాలమ్మ తల్లిజ కి పూజలు నిర్వహించారు. కొబ్బరి కాయ కొట్టి అనంతరామ తీర్థప్రసాదా.

# వచ్చేవారం పల్లె పండుగ

## కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా




**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 8**

ఇటీవల జరిగిన గ్రామసభలలో గుర్తించిన పనులను వచ్చేవారం ప్రారంభించాలని పల్లెల్లో జరిగే పనులతో పల్లె పండుగలా ఉంటుందని మంగళవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్ ను ఉద్దేశించి కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. గ్రామసభలలో గుర్తించిన పనులన్నింటినీ వచ్చేవారం పల్లె పండుగ 'కార్యక్రమంలో పూర్తిస్థాయిలో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు. ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ మంగళవారం అమరావతి సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ప్రకాశం భవనం నుంచి ఆమె పాల్గొన్నారు. ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో చేపట్టే పనుల వివరాలను ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు. 972 పనులకు పరిపాలన అనుమతులు ఇచ్చామని, 928 పనులకు సాంకేతిక అనుమతులు లభించాయని చెప్పారు. పెండింగ్ లో ఉన్న ప్రతిపాదనలకు కూడా సాంకేతిక అనుమతులు లభిస్తే వాటినీ చేపడుతామని తెలిపారు. నిర్మాణ పనులు చేపట్టడానికి ఇసుక పరంగా సమస్యలు లేవని,సిమెంటు సరఫరా సకాలంలో జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం పర్యవేక్షిస్తే జనవరి నాటికి ఈ పనులన్నీ పూర్తయ్యేలా చూస్తామని కలెక్టర్ చెప్పారు. పనులన్నీ చేపట్టడానికి సంబంధిత స్థానిక ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ఇప్పటికే ప్రణాళిక రూపొందించామని ఆమె వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పి.డి. జోసఫ్ కుమార్,డిపిఓ ఉషారాణి, జెడ్పి సీఈవో చిరంజీవి,పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.

## రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులను పాటించాలి

### మండల వ్యవసాయ అధికారి జైను లాబ్దిన్

**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 8**

రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులను పాటించడం ద్వారా అధిక దిగుబడులను సాధించుకోవాలని మండల వ్యవసాయాధికారి షేక్ జైను లాబ్దిన్ కోరారు మంగళవారం నాడు మండలంలోని మాదాల వారి పాలెం, నంది పాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయాధికారి జైనులబ్దిన్ రైతులతో సమావేశం జరిపి వ్యవసాయపరంగా పలు సలహాలు సూచనలు అందించారు అలాగే ఆయా గ్రామాల్లో రైతులు సాగుచేసిన పంటలను పరిశీలించి, పంటల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అమలు చేస్తున్న వివిధ పథకాలను రైతులు సద్వినియోగ పరచుకోవడం ద్వారా ఆర్థికంగా ఎదగాలని వ్యవసాయాధికారి జైనులాబ్దిన్ సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పాఠ్యాంశాలతో పాటు జనరల్ నాలెడ్జ్ కూడా పెంపొందించాలి







**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం అక్టోబర్ 8**

విద్యార్థులకు పాఠ్యాంశాల బోధనతో పాటు జనరల్ నాలెడ్జి పెంపొందేలా బోధన వుండాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అన్నారు. మంగళవారం ఒంగోలు కేంద్రీయ విద్యాలయంలో జరిగిన మేనేజ్మెంట్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ తమీ మ్ అన్సారియ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రీయ విద్యాలయం పరిస్థితి, 2024-25 సెషన్ కోసం అడ్మిషన్ మార్గదర్శకాలు, తరగతుల వారీగా విద్యార్థుల నమోదు, సిబ్బంది మంజూరు మరియు ఖాళీ పోస్టులు వివరాలు, గత కమిటీ సమావేశం ఎజెండా వివరాలు, తీసుకున్న చర్యలు, ప్రస్తుత కమిటీ సమావేశం ఎజెండా వివరాలు తదితర అంశాలను కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ ఎం. మనీష్ కుమార్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులకు పాఠ్యంశాల బోధనతో పాటు జనరల్ నాలెడ్జి పెంపొందేలా బోధన ఉండాలన్నారు. సమాజంలో ఉత్తమ పౌరులుగా జీవించేలా విద్యార్థులను తీరిచిదిద్దాలసిన భాధ్యత మీ పై ఉందన్నారు. క్రమం తప్పకుండా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు విద్యార్థుల్లో గ్రూప్ యాక్టివిటీస్ ను పెంపొందించాలన్నారు. పిల్లల్లో వున్న సృజనాత్మకతను గుర్తించి అందుకనుగుణంగా భోధన వుండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పాఠశాల పక్కనే అందుబాటులో ఉన్న ప్లే గ్రౌండ్ కోసం భూమి కేటాయింపు విషయమై పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో కేంద్రీయ విద్యాలయం కమిటీ సభ్యులు స్టెప్ సి ఈ ఓ లోకేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. సురేష్ కుమార్, ఒంగోలు రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ ప్రకాష్ బాబు, జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ సీతాలక్ష్మి, ఒంగోలు కేంద్రీయ విద్యాలయం రిటైర్డ్ ప్రిన్సిపాల్ సూర్యప్రకాష్ రావు, ఒంగోలు మునిసిపల్ కార్పోరేషన్ ఇంజనీర్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి























**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం అక్టోబర్ 8**

స్వర్ణాంధ్ర -2047 ఎపి విజన్ అజెండాతో రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రతిఒక్కరూ తప్పనిసరిగా భాగస్వాములు కావాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ రూపకల్పన లో భాగంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ఒంగోలు కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాల్లో మంత్రి, శాసనసభ్యులతో వర్క్ షాప్ నిర్వహించారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు, గిద్దలూరు, మార్కాపురం, కనిగిరి శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు, ముత్తుముల అశోక్ రెడ్డి, కందుల నారాయణ రెడ్డి, డా. ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి , జాయింట్ కలెక్టర్ శ్రీ ఆర్. గోపాల క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మార్గదర్శకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వర్ణాంధ్రట2047 విజన్ ను అభివృద్ధి చేసేందుకు సమగ్ర కసరత్తు చేపట్టిందన్నారు. ప్రధాన మంత్రి చెప్పినట్లుగా 2047 నాటికి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తి అయ్యే నాటికి భారత దేశం పూర్తిగా అభివృద్ధి చెంది ఉండాలన్న లక్ష్యంతో వికసిత్ భారత్ పేరుతో అన్నీ రంగాలను అభివృద్ధి చేసేలా 2047 కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరుగుచున్నదన్నారు. అందులోభాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర భాబు నాయుడు స్వర్ణాంధ్రటద్వారా ఈ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడం, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పూర్తిగా రూపు మాపాలని, ప్రజల జీవన ప్రాణాలు పెరగాలి, తలసరి ఆదాయం పెరగాలాన్న లక్ష్యంతో ముందుకు పోతున్నారన్నారు. ముందుగా ప్రైమరీ సెక్టార్ ను మరింతగా బలోపేతం చేయాలన్న లక్ష్యంతో వారున్నారన్నారు. వ్యవసాయ దాని అనుబంధ రంగాలను మరింతగా ప్రోత్సహించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఆనాడు అనంతపురం జిల్లా కరువు ప్రాంతంగా వుండేదని, 2014-19 సంవతరాల కాలంలో ఆనాడు ప్రభుత్వం తీసుకున్న చర్యలు, ఉద్యాన పంటల ప్రోత్సాహకం వలన నేడు అనంతపురం జిల్లా మంచి ఆదాయంతో సస్యశ్యామలంగా వుందన్నారు. ప్రతి ఒక్క ప్రాంతాన్ని మండల యూనిట్ గా అభివృద్ధి పథంలో నడిపించేలా ముందుకు పోతున్నామన్నారు. ఎన్నికల హామీల్లో చెప్పిన విధంగా 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంతో ముందుకు పోతున్నట్లు, అలాగే యువతకు నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను అమలు చేస్తూ యువత సేవలను సమర్ధవంగా వినియోగించుకొనేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. స్కిల్ సెన్సెస్ కూడా చేపడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. పారిశ్రామిక రంగంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఏం.ఎస్.ఏం.ఈ పార్కుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో ఫార్మా రంగాన్ని ముందుకు తీసుకువచ్చేందుకు అలాగే జిల్లాలో గ్రానైట్ రంగానికి మరింతగా ప్రోత్సాహం కల్పించేలా ముందుకు పోతున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో వ్యవసాయ దాని అనుబంధ రంగాలను మరింతగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు మంత్రి వివరించారు. వెలుగొండ ప్రాజెక్ట్ ను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి తెలిపారు. ప్రకాశం జిల్లా ఏర్పాటు వెనుకబడిన ప్రాంతాలతో ఏర్పడటం జరిగిందని, జిల్లాలో వీలైనంత వరకు చెక్ డ్యామ్ ల నిర్మాణాలను చేపట్టి సమర్ధవంతంగా నీటి సంరక్షణ చర్యలు చేపట్టేలా ప్రణాళికలు చేపడుతున్నట్లు మంత్రి వివరించారు. మార్కాపురం మెడికల్ కళాశాలలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించి త్వరలో ప్రారంభించుకొనేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దొనకొండ పారిశ్రామిక వాడను అభివృద్ధి చేసుకునేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. జిల్లాలో భూ సమస్యల పై దృష్టి సారించడం జరిగిందని, అందులో భాగంగా త్వరలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని మంత్రి ఈ సంధర్భంగా తెలిపారు. ప్రకాశం జిల్లాను 2047 నాటికి స్వర్ణ ప్రకాశం గా ముందుకు తీసుకెళ్ళేందుకు జిల్లాలో వ్యవసాయ, విద్య, వైద్య, పారిశ్రామిక రంగాలతో పాటు పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించడం జరుగుచున్నదని, ప్రతి ఒక్కరూ ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. విద్య, యువతకు ఉపాధి, పారిశ్రామిక రంగం అభివృద్ధి జిల్లా లో వున్న వనరులను సమర్ధవంతంగా వినియోగించుకోవడం ద్వారా జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరూ స్వర్ణాంధ్రట2047 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మంత్రి పిలుపు నిచ్చారు. స్వర్ణాంధ్రట2047 లక్ష్య సాధనకు భవిష్యత్ తరాలకోసం అధికారులు కృషిచేయాలని మంత్రి అన్నారు.

జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి స్వర్ణాంధ్రట2047 విజన్ డాక్యుమెంటరీని రాష్ట్రంలో తయారు చేయడం జరుగుచున్నదన్నారు. అందులో భాగంగా ప్రకాశం జిల్లా కు సంబంధించి విజన్ డాక్యుమెంట్ ను తయారు చేయడానికి శాఖల వారిగీ రెండు నెలల నుండి ఈ విజన్ డాక్యుమెంట్ ను ఎలా తయారు చేయాలి అన్న విషయాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. మన జిల్లా అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల పై అన్నీ రంగాల ప్రజలను భాగస్వాములు చేసి అందరి సలహాలు సూచనలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. అందులో భాగంగా ఈ రోజు ప్రజాప్రతినిధులను ఈ విజన్ డాక్యుమెంటరీ తయారీలో భాగస్వాములను చేసి వారి సూచనలు, సలహాలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. 2047 విజన్ సాకారమవ్వాలంటే, వ్యూహాత్మక దృష్టి సారించాల్సిన కొన్ని రంగాలను ఇక్కడ గుర్తించడమైనది. వ్యవసాయ దాని అనుబంధ రంగాలు, విద్య మరియు నైపుణ్యం, ఆరోగ్యం మరియు సామాజిక సంక్షేమం, మౌలిక సదుపాయాలు మరియు కనెక్టివిటీ, సుస్థిరత మరియు వాతావరణ సమతుల్యత, ఆర్థికాభివృద్ధి, అత్యాధునిక తయారీరంగం లాజిస్టిక్స్, నాలెడ్జ్ ఎకానమీ పై ప్రత్యేక దృష్టి సారించేలా ఆ శాఖల ద్వారా 15 శాతం వృద్ధి రేటుతో రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, మండల స్థాయిలో రాబోయే 5 సంవత్సరాల కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనకు ప్రణాళికలు రుపోందిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలతో నన్ను కేంద్ర హౌసింగ్ అర్బన్ డెవలప్మెంట్ పార్లమెంట్ కమిటీకి ఛైర్మన్ గా నియమించడం పట్ల ముఖ్యమంత్రి కి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కమిటీ లో అమృత్, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు వుంటాయని, రానున్న రోజుల్లో ప్రకాశం జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. వెనుక బడిన జిల్లా అయిన ప్రకాశం జిల్లా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, స్వర్ణాంధ్రట2047 విజన్ డాక్యుమెంట్ లో భాగంగా జిల్లా ను ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలన్నా విషయంపై ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని, అలాగే సి.ఎస్.ఆర్ నిధులను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

స్వర్ణాంధ్రట2047 విజన్ డాకుమెంటరీ రూపకల్పనలో జిల్లా అన్నీ రంగాలలో అభివృద్ధి ప్రధంలో ముందుకు వెళ్ళేల్లా , ముఖ్యంగా వెనుకబడిన పశ్చిమ ప్రకాశం ప్రాంత అభివృద్ధిని దృష్టిలో వుంచుకొని స్వర్ణాంధ్రట2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించాలని అందుకనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలపై ఈ కార్యక్రమానికి హాజరైన ఒంగోలు, గిద్దలూరు, మార్కాపురం, కనిగిరి శాసన సభ్యులు దామాచర్ల జనార్ధన రావు, ముత్తుముల అశోక్ రెడ్డి, కందుల నారాయణ రెడ్డి, డా. ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి తమ అభిప్రాయాలను, సూచనలు తెలియచేసారు. ఈ సంధర్భంగా వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, మత్స్య శాఖ, పరిశ్రమలు, జల వనరులు, ఆర్.డబ్ల్యూ. ఎస్., పర్యాటక శాఖలు రూపొందించిన విజన్ డాక్యుమెంట్ ను సంబంధిత శాఖల అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ వర్క్ షాప్ లో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత, ఒంగోలు ఆర్డీఓ లక్ష్మి ప్రసన్న, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వేంకటేశ్వర రావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కరెన్సీ నోట్లతో దర్శనమిచ్చిన దుర్గామాత






**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 8**

కందుకూరు కోవూరు రోడ్ లోని శ్రీశ్రీశ్రీ దుర్గా భవాని దేవస్థానం నందు దేవీ నవరాత్రుల్లో భాగంగా ఆరవ రోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఆలయ కమిటీ వారు లక్ష్మీదేవి అలంకరణకు రూ 20,40,000 రూపాయల కొత్త నోట్లతో అమ్మవారి అలంకరణ వైభవంగా చేశారు. కరెన్సీ నోట్లతో శ్రీ దుర్గా మాత దర్శనము ఇవ్వడంతో భక్తులు భక్తితో పరవశించిపోయారు. ఆలయ అర్చకులు కోవూరు మాధవరావు స్వామి అమ్మవారికి అష్టోత్తరం, కుంకుమ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చక స్వామి మాట్లాడుతూ ఆరవ రోజు లక్ష్మీదేవి రూపంలో భక్తులకు అమ్మవారి దర్శనం ఇచ్చారని, అమ్మవారిని దర్శించుకున్న ప్రతి ఒక్కరికి, కందుకూరు ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారికి వైభవంగా అభిషేకం, పల్లకి సేవ





**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 8:**

కందుకూరు గ్రామదేవత ఆదిపరాశక్తి శ్రీ శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవీ నవరాత్రి ఉత్సవాలు ఆలయ ఈవో కృష్ణవేణి ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆరవ రోజు మంగళవారం శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారికి ఉదయం అమ్మవారికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో వైభవంగా అభిషేకం నిర్వహించారు. అమ్మవారిని కన్నుల పండుగగా అలంకరించి, అమ్మవారి అష్టోత్తరం కుంకుమ పూజ నిర్వహించారు. ఉభయ దాతలు పసుపులేటి రామకృష్ణయ్య ధర్మపత్ని ఉమాదేవి, సన్నారెడ్డి సురేష్ రెడ్డి ధర్మపత్ని రమ్య, బొగ్గవరపు వెంకట సత్యనారాయణ ధర్మపత్ని ధాత్రి సత్య, గుర్రం శ్రీనివాసులు ధర్మపత్ని సీతా వరలక్ష్మి, తుమ్మపూడి సురేష్ బ్రదర్స్, వరి కోటి శివరామ్ ధర్మపత్ని ప్రేమలత అమ్మవారి సేవలో పాల్గొన్నారు. సాయంత్రం వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు. అమ్మవారి పల్లకి సేవ ముందు మంగళ వాయిద్యాలు శ్రీ సరస్వతి నిలయం నటరాజనాట్యమండలి వారిచే కోలాటం, పడమటి బలిజ పాలెం వారిచే కోలాటం భక్తులను ఆకట్టుకుంది. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు . ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కృష్ణవేణి, భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ కామాక్షి దేవిగా దర్శనమిచ్చిన శ్రీ కోట సత్యమాంబా




**బేస్తవారిపేట,పెన్ పవర్ అక్టోబర్ 8:**

దసరా శరన్నవరాత్రులలో అలంకరణలో భాగంగా శ్రీ కోటకు సత్యమాంబాదేవి మంగళవారం శ్రీ కామాక్షి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. శరన్నవరాత్రుల్లో కావడంతో భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి భక్తులు నైవేద్యాలు, కాయ కర్పూరాలు అందజేసి అమ్మవారి అనుగ్రహం పొందారు. అన్నం శ్రీనివాసులు, వెంగళరావు మరియు రమణ స్వామి లు అమ్మవారిని శ్రీ కామాక్షి అమ్మవారిగా అలంకరింప చేశారు. ఉభయ దాతలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారిని దర్శించుకునేందుకు కంభం, బేస్తవారిపేట,అర్ధవీడు, గిద్దలూరు, మార్కాపురం తదితర మండలాలకు చెందిన భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ కమిటీ నిర్వహకులు ప్రత్యేక ఏర్పాటు చేసి అమ్మవారి తీర్థ ప్రసాదలను అందజేశారు. మధ్యాహ్నం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు.

**లలితాదేవిగా వాసవి కన్యకా పరమేశ్వరి**

బేస్తవారిపేట లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు లలితాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. నవరాత్రుల్లో భాగంగా నాలుగవ రోజు అమ్మవారు అన్నపూర్ణాదేవిగా దర్శని రావడంతో భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ నిర్వహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



## సీనియర్ సిటిజన్స్ అందించే రాయితీపై అవగాహన



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, అక్టోబర్ 8**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సీనియర్ సిటిజన్లకు ఇస్తున్న టిక్కెట్ ఛార్జీలలో 25 శాతం రాయితీపై మంగళవారం వృద్ధులకు పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు అవగాహన కల్పించారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే 60 ఏళ్ల దాటిన వృద్ధులందరికీ ఈరాయితీ వర్తిస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏ.పి ఎస్.ఆర్.టి.సి ద్వారా బస్సులలో అందిస్తున్న ఈపథకాన్ని కోరుకునే సీనియర్ సిటిజన్‌లు తమ ఆధార్ కార్డ్, సీనియర్ సిటిజన్ ఐడి కార్డ్, పాన్ కార్డ్, ఓటర్ ఐడి కార్డ్, పాస్‌పోర్ట్ లేదా రేషన్ కార్డ్ వీటిలో ఏదైనా ఒకటి జిరాక్స్ కాకుండా ఒరిజినల్ కార్డులు మరియు డిజిటల్ రూపంలో తప్పనిసరిగా బస్సులో ఉన్న కండక్టర్,డ్రైవర్ లకు చూపించి రాయితీ పొందగలరని అన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి



**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల అక్టోబర్ 8:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ వ్యక్తిగత పర్యటన నిమిత్తం సోమవారం బాపట్ల జిల్లాకు విచ్చేసి పాండురంగాపురంలోని గోల్డెన్ రిసార్ట్స్ నందు బస చేసినారు. మంగళవారం పర్యటన ముగించుకొని వెళుతుండడంతో జిల్లా ఎస్పీ తుషార్ డూడి గవర్నర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసినారు.

## ఆర్డీఓ ను మర్యాదపూర్వకంగా కలసిన ఆర్టీసీ డియం




**కావలి : పెన్ పవర్ అక్టోబర్ 8**

నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్డీఓ సన్నీ వంశీకృష్ణను ఎపియస్ ఆర్టీసి కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా డియం శ్రీనివాసులు మాట్లాడుతూ, గ్రూపు వన్ టాపర్ కావలి ఆర్డీఓ గా కావలి డివిజన్ ప్రజల అదృష్టం అని, ముఖ్యంగా యువతకు స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికలు విజయవంతానికి తమ డిపో కార్మికులు రవాణా విషయంలో తమ శక్తి మేరా కృషి చేసి, వోటింగ్ యంత్రాలు, విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను సకాలంలో గమ్యాలకు చేర్చి ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారని వివరించారు. ఆర్డీఓను కలసిన వారిలో ట్రాఫిక్ సూపరింటెండెంట్ యం రామకృష్ణ, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి రవిప్రకాష్ లు ఉన్నారు.

## శ్రీ పార్వతీ దేవి అలంకరణలో అమ్మవారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి.

**వెన్ పవర్, కంభం అక్టోబర్ 8**

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు మంగళవారం శ్రీ పార్వతి దేవి అలంకారణ లో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . కంభం లో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారు ప్రతిరోజు ఒక దివ్యాలంకరణలో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. శివ పంచాయిన యజ్ఞం రుద్రాభిషేకం అష్టోత్తర శతనామావళి కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో కుంకుమార్చనలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీల వారు ఏర్పాట్లు చేశారు. నిత్యం పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పూజ కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.



# త్వరలో వైసిపి పార్టీని వీడనున్న మన్నెమాల

### మరి వారి పయనం జనసేననా... టిడిపి నా...

### అభిమానులు ఉత్కంఠంతో ఎదురుచూపులు.

**కావలి పెన్ పవర్ అక్టోబర్ 8**

కావలి నియోజకవర్గం లో రోజురోజుకి రాజకీయాలు మలుపు తిరుగుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వంలో కావలి నియోజకవర్గం లో రామిరెడ్డిని రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని గెలిపించడంలో ప్రముఖ పాత్ర వహించిన మన్యమాల సుకుమార్ రెడ్డి ప్రస్తుతం రామిరెడ్డి పై తిరుగుబాటు బావుటా ఎగరవేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో విభేదించిన మన్నెమాల అధిష్టానం ఎన్ని రాజీ ప్రయత్నాలు చేసినప్పటికీ అవి సఫలం కాలేదన్న విషయం అందరికీ తెలిసినదే ,అయితే కావలి నియోజక వర్గం అవినీతి మయమై లో కూరుకుపోయిందని వైసిపి నాయకులు కావలి నియోజకవర్గాన్ని దోచుకోవడం దాచుకోవడంలో ప్రధాన పాత్ర వహించిన ఆ ఇద్దరు నాయకుల మధ్య నగదు లావాదేవులో మరి ఏ ఇతర కారణాల ద్వారా వారి మధ్య



దూరం పెరిగి ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్న పరిస్థితులు కూడా ఉన్నాయి ఇటీవల కాలంలో మన్నెమాల సుకుమార్ రెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ, ఒక కేసు విషయమై నామీద లేనిపోని అబద్దాలతో నింద వేశారని పత్రికాముఖంగా తెలిపారు. నేనంటే ఏమిటో కావలి నియోజకవర్గం ప్రజలకు తెలుసని త్వరలోనే నా రాజకీయ భవిష్యత్తును ప్రకటించనున్నట్లు తెలిపారు. అనంతరం కొంతమంది పాత్రికేయుల అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ ప్రస్తుతం నేను వైసీపీలో ఉన్నానని దసరా తర్వాత నా రాజకీయ భవిష్యత్తు గురించి తెలుపుతానని వివరించారు మరి త్వరలో రానున్న దసరాకు మన్నెమాల సుకుమార్ రెడ్డి పయనం ఎలా ఉంటుందోనని కావలి నియోజకవర్గ ప్రజలు ఆయన అభిమానులు జనసేన లేక తెలుగుదేశం పార్టీ నా... ఉత్కంఠంతో ఎదురుచూస్తున్నారు.

# గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంగా పని చేయాలి

### గ్రామ పంచాయతీల ఉపసర్పంచులు, వార్డు మెంబర్ల సమావేశంలో కొమరోలు ఎంపిపి కామూరి అమూల్య

### పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పనకు కృషి చేయాలి -ఎఫ్ ఎ సి ఈఓఆర్డి బ్రహ్మయ్య

**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 8.**

గ్రామాలలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంగా కృషి చేయాలని కొమరోలు ఎంపీపీ కామూరి అమూల్య పేర్కొన్నారు. కొమరోలు లోని మండల పరిషత్ సమావేశపు హాలులో మంగళవారం ఆర్ జి ఎస్ ఏ రిప్రెషర్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు .ఆ కార్యక్రమానికి ఎఫ్ఎసి ఈఓఆర్డి దేవరశెట్టి బ్రహ్మయ్య అధ్యక్షత వహించగా ,మండల పరిషత్ అధ్యక్షురాలు కామూరి అమూల్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన ఏడు గ్రామపంచాయతీల ఉపసర్పంచులు ,వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శుల ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నదని ముఖ్యంగా ప్రజలకు తాగునీరు విద్యుత్తు పారిశుధ్యం తదితర సౌకర్యాలు కల్పించాలన్నదే ప్రభుత్వ ఆశయమని అందువల్ల సంబంధిత అధికారులు ,ప్రజాప్రతినిధులు సమన్వయంగా పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు, సౌకర్యాలు కల్పించేందుకు పాటుపడాలని ఆమె కోరారు. గ్రామాల అభివృద్ధే దేశ అభివృద్ధి అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకొని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బ్రహ్మయ్య మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు తాగునీరు ,పారిశుద్ధ్యం, విద్యుత్ సౌకర్యం కల్పించాలనే ఆశయంతో ప్రభుత్వం ప్రజా ప్రతినిధులకు, అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. అందువల్ల గ్రామపంచాయతీ పరిధిలోని అధికారులు



ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేస్తూ ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలని ఆయన కోరారు. తొలివిడతగా మంగళవారం నిర్వహించిన శిక్షణా తరగతులకు కొమరోలు మండలంలోని అల్లినగరం, బాదినేనిపల్లి, బ్రాహ్మణపల్లి, చింతలపల్లి ,దద్దవాడ ,ఎడమకల్లు, ముక్తాపురం రాజుపాలెం పంచాయతీలో చెందిన ఉపసర్పంచులు ,వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు .కొమరోలు మండలంలో మిగిలిన ఏడు పంచాయతీలకు సంబంధించిన ఉపసర్పంచ్లు వార్డు మెంబర్లకు పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించ ఉన్నట్లుగా ఈ ఓ ఆర్ డి బ్రహ్మయ్య తెలిపారు. ఆ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కొమరోలు పంచాయతీ కార్యదర్శిగా దేవరశెట్టి బ్రహ్మయ్య

### ఎఫ్ఎసి ఈ ఓ ఆర్ డి గా కూడ బాధ్యతలు స్వీకరణ

### గతంలో కొమరోలు కార్యదర్శిగా పనిచేసే బదిలీపై వెళ్లిన బ్రహ్మయ్య

**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 8**

కొమరోలు పంచాయతీ గ్రేడ్ 2 కార్యదర్శి గా దేవరశెట్టి బ్రహ్మయ్య ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. కొమరోలు పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న కావడి సురేష్ కుమార్ కొంతకాలంగా సెలవు పెట్టి వెళ్లారు. దీనితో కొమరోలు ఈవో ఆర్డీగా పనిచేస్తున్న ఆదం షఫీకు కొమరోలు పంచాయతీ బాధ్యతలు అప్పగించారు .అయితే సాధారణ బదిలీలలో భాగంగా ఆదం షఫీ దొనకొండకు బదిలీ అయ్యారు. అంతేకాక సెలవు పై వెళ్లిన కావడి సురేష్ ను బదిలీ చేశారు దీనితో కొమరోలు మండలంలో ఈఓఆర్డి పోస్ట్ తో పాటు కొమరోలు పంచాయతీ కార్యదర్శి పోస్టు ఖాళీ ఏర్పడింది .కంభం లో గ్రేడ్ వన్ పంచాయతీ



కార్యదర్శి గా పనిచేస్తున్న దేవరశెట్టి బ్రహ్మయ్యను కొమరోలు పంచాయతీ గ్రేడ్ 2 కార్యదర్శిగా నియమిస్తూ ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసింది .ఆ మేరకు బ్రహ్మయ్య కొమరోలు పంచాయితీ గ్రేడ్ 2 కార్యదర్శిగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. అంతేకాక కొమరోలు మండల పరిషత్ కార్యాలయంలో ఖాళీగా ఉన్న ఈ ఓ ఆర్ డి పోస్ట్ కు బ్రహ్మయ్యను ఎఫ్ ఎ సి ఈ ఓ ఆర్ డి గా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఆ మేరకు బ్రహ్మయ్య ఎఫ్ఎసి ఈవో ఆర్ డి గా కూడా బాధ్యతలు స్వీకరించారు. బ్రహ్మయ్య గతంలో కొమరోలు పంచాయతీ గ్రేటు కార్యదర్శి గా పనిచేసి కంభంకు బదిలీపై వెళ్లారు. రెండవసారి బ్రహ్మయ్య కొమరోలు పంచాయతీ కార్యదర్శి గా బాధ్యతలు స్వీకరించారు.

## దసరా మహోత్సవంలో భాగంగా అమ్మవారిని దర్శించుకున్న శిద్దా...





**దర్శి పెన్ పవర్ అక్టోబర్ 8**

దేవి నవరాత్రుల సందర్భంగా ప్రకాశం జిల్లా దర్శి మాజీ మంత్రివర్యులు శిద్దా రాఘవరావు సతీమణి శ్రీమతి లక్ష్మీ పద్మావతితో కలిసి దసరా మహోత్సవాలలో భాగంగా అక్టోబర్ 8వ తేది త్రిపుర సుందరి అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా త్రిపురాంతకంలోని శివాలయం దేవస్థానంలో కొబ్బరికాయ కొట్టి ఆ పరమశివుణ్ణి దర్శించుకొని అభిషేకాలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరంచడం జరిగింది. తదరణంతరం త్రిపురాంతకం లో ఉన్న త్రిపురసుందరి ఆలయంలో దసరా మహోత్సవాల్లో భాగంగా శ్రీమత్ బాల త్రిపురసుందరి దేవి అమ్మవారికి అభిషేకం, కుంకుమ అర్చన జరిపించారు శిద్దా దంపతులు. ఆలయ అధికారులు శ్రీ శిద్దా రాఘవరావు, వారి దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమములో కుటుంబసభ్యులు కూడ హాజరైవ్వడం జరిగింది.

## హర్యానాలో భారతీయ జనతా

### ఘన విజయం ,గిద్దలూరు లో సంబరాలు



**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 8**

హర్యానాలో భారతీయ జనతా పార్టీ హ్యాట్రిక్ ఘన విజయం సాధించిన వేళ గిద్దలూరు పట్టణ అధ్యక్షుడు అప్పిశెట్టి ఉదయశంకర్ ఆధ్వర్యంలో మంగళవారం బిజెపి నాయకులు భారీఎత్తున సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి పాల్గొన్నారు . కేక్ కటచేసి బాణసంచాపేల్చారు. గిద్దలూరు బిజెపి నాయకులు జిల్లా అధికార ప్రతినిధిజేవి నారాయణ,,జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ వలీ, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దూదేకుల బాదుల్లా, గిద్దలూరు టౌన్ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కొప్పుల నరసింహులు, జిల్లా కార్యవర్గ సభ్యుడు ముప్పరి శ్రీనివాసులు అసెంబ్లీ ఎస్ సి మోర్చా అధ్యక్షుడుబండారి జయప్రసాద్,రామకృష్ణ, మారుతి ప్రసాద్, శ్రీనివాసులు,రవి,రమేష్, కృష్ణ, బిజెపి టిడిపి జనసేన నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# 2024 అక్టోబర్ 14 నుండి 20 వరకు పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు

### శంఖు స్థాపనకు గ్రామ పంచాయతీల వారీగా, ఎం ఎల్ ఏ ల వారీగా రోజు మ్యాప్ లను సిద్ధం చేయండి ఉప ముఖ్యమంత్రి

### జిల్లాలో గ్రామీణ రోడ్లు, పశు సంపద అభివృద్ధికి కృషి చేస్తున్నాం

### జిల్లాలో పశు సంపద అధికంగా ఉన్నందున పశువుల షెడ్ లు ఎక్కువ శాతం మంజూరు చేయవలసిన ఆవశ్యకత ఉంది: జిల్లా కలెక్టర్





**చిత్తూరు, పెన్ పవర్ అక్టోబర్ 08 :**

రాష్ట్రంలో 2024 అక్టోబర్ 14 నుండి 20 వరకు పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, కార్యక్రమంలో భాగంగా శంఖు స్థాపనకు గ్రామ పంచాయతీల వారీగా, ఎం ఎల్ ఏ ల వారీగా రోజు మ్యాప్ లను సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి 2024 అక్టోబర్ 14 నుండి 20 వరకు నిర్వహించనున్న పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమ నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా సచివాలయం నుండి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జెడ్పి సిఈఓ రవికుమార్ నాయుడు, పిఆర్ ఎస్ఈ శంకర్ నారాయణ,డ్వామా పిడి రవి కుమార్, డిపిఓ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 2024 అక్టోబర్ 14 నుండి 20 వరకు పల్లె పండుగ %--% పంచాయతీ వారోత్సవాలలో భాగంగా పెద్ద ఎత్తున భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కార్యక్రమ వివరాలను శాసన సభ్యులకు ముందుగానే తెలియజేసి, రోజు వారీ కార్యక్రమాల రోడ్డు మ్యాప్ ను సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, సంబంధిత శాఖల సిబ్బంది హాజరయ్యేలా చూడాలన్నారు. ప్రతి పంచాయతీలో ప్రభుత్వ భవనాల గోడల పై, కాంపౌండ్ వాల్ ల పై 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం ద్వారా చేపట్టబోయే పనులు, పూర్తి చేసిన పనుల వివరాలను తెలిపేలా సిటిజన్ నాలెడ్జ్ బోర్డు ను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో గ్రామీణ రోడ్లు, పశు సంపద అభివృద్ధి లక్ష్యంగా గ్రామీణ ప్రాంతాలలో 1,356 సిసి, 14 బిటి రోడ్ల నిర్మాణ పనులకు మంజూరు ఇత్తర్వులు ఇవ్వడం జరిగిందని, సాంకేతిక ఉత్తర్వులు ఇవ్వడంతో పాటు జియో ట్యాగింగ్ కూడా చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. దీనితో పాటు జిల్లాలో పశు సంపద అధికంగా ఉన్నందున అధికంగా పశువుల షెడ్ లు మంజూరు చేయవలసిన ఆవశ్యకత ఉన్నదని, గ్రామీణ ప్రాంతాలలో అంగన్వాడీ భవనాల సంఖ్య పెంచవలసి ఉందని ఉప ముఖ్యమంత్రికి కలెక్టర్ వివరించారు.

## బంగారుపాళ్యం మండల మహిళా సమైక్య ఏపీఎం రవిని కలసిన కీరమంద టిడిపి నాయకులు



**బంగారుపాళ్యం, పెన్ పవర్ అక్టోబర్ 08 :**

చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండలం, కీరమంద గ్రామానికి చెందిన రాష్ట్ర పాలయకరి కార్పొరేషన్ మెంబర్, మాజీ ఎంపీటీసీ కే. శ్రీనివాసులు ఆధ్వర్యంలో, బంగారుపాళ్యం మండల మహిళా సమైక్య ఏపిఎం రవిని మంగళవారం కలసి, శాలువాలు కప్పి మర్యాదపూర్వకంగా బంగారుపాళ్యం మండల మహిళా సమైక్య కార్యాలయం నందు కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు మాట్లాడుతూ, తమ గ్రామంలోని మహిళా డ్వాక్రా సంఘాలకు అధిక మొత్తంలో డబ్బులు ఇచ్చి, పేద కుటుంబాలు లేకుండా ప్రతి ఒక్క సంఘ మహిళను ఆదుకోవాలని ఏపీఎం రవిని కోరారు. ఈ విషయంపై ఏపిఎం రవి సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం నుండి వచ్చే డబ్బులను డ్వాక్రా సంఘాలకు తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరికి అందజేస్తామని ఆయన తెలియజేశారు. ప్రతి ఒక్క డ్వాక్రా మహిళ సంఘ పొదుపులను ప్రతి ఒక్క నెల చెల్లించుకుంటూ, తాము తీసుకున్న డబ్బులను సకాలంలో చెల్లిస్తే, మరింత అభివృద్ధికి తోడ్పాటు తీసుకుంటామని ఏపిఎం రవి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కే. శ్రీనివాసులు, గోపాల్, బాలయ్య, హరికృష్ణ రెడ్డి, తన అనుచర గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# దుర్గమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించిన పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్





**కాణిపాకం, పెన్ పవర్ అక్టోబర్ 08 :**

దసరా నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం తరపున విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ వారికి పవిత్ర సారెను పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ సమర్పించారు. ఏడాదిలో ఆషాడమాసం, దసరా నవరాత్రులు ఉత్సవాల సందర్భంగా రెండు సార్లు కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయం నుండి పవిత్ర సారెను సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మధ్యాహ్నం పవిత్రమైన దసరా నవరాత్రుల సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ శ్రీ కనక దుర్గమ్మ వారికి దసరా నవరాత్రుల సారెను అందజేశారు. ముందుగా కనక దుర్గమ్మ ఆలయం వద్దకు విచ్చేసిన శాసనసభ్యులు మురళీమోహన్ కి ఆలయ కార్యనిర్వహణాధికారి కె.ఎస్. రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీ కనకదుర్గమ్మ వారి దర్శనంతరం మురళీమోహన్ అమ్మవారికి దసరా నవరాత్రుల సారె సమర్పించారు. అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం అందించగా, ఆలయ ఈవో శేషవస్త్రంతో సత్కరించి శ్రీ అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేసారు. ఈ సందర్భంగా డాక్టర్ కలికిరి మురళీమోహన్ మాట్లాడుతూ... పూతలపట్టు నియోజకవర్గాన్ని అన్ని విధాలు అభివృద్ధి చేయగలిగే శక్తిని ప్రసాదించాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్, కాణిపాకం ఈవో గురుప్రసాద్, సిపి రాజశేఖర్ బాబు, మాజీ కాణిపాక ఆలయ చైర్మన్ మణినాయుడు, బంగారుపాళ్యం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు జయప్రకాష్, ఐరాల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గిరిధర్ బాబు, రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, బంగారుపాళ్యం క్లస్టర్ ఇంఛార్జ్ ధరణీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న...





**కాణిపాకం, పెన్ పవర్ అక్టోబర్ 08**

స్వయంభూ శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారిని ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. మంగళ వారం మధ్యాహ్నం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన ముఖ్యమంత్రి కార్యదర్శి వారికి వేద పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనంతో తీర్థ ప్రసాదాలను అందజేశారు. జిల్లా కలెక్టర్ స్వామి వారి చిత్రపటాన్ని ముఖ్య కార్యదర్శి వారికి అందజేశారు. కాణిపాకం దేవస్థానం నకు చేరుకున్న ముఖ్యమంత్రి కార్యదర్శి కి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి స్వాగతం పలికారు. వీరి వెంట అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు, ఆలయ ఏ ఈ ఓ విద్యా సాగర్ రెడ్డి, ఐరాల తహసిల్దారు మహేష్ కుమార్, సంబంధిత అధికారులు కలరు.

## శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణతో వజ్రాలపురం బోయకొండ గంగమ్మ



**బంగారుపాళ్యం, పెన్ పవర్ అక్టోబర్ 08 :**

చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండలం, వజ్రాలపురం బోయకొండ గంగమ్మ దసరా ఉత్సవాల్లో భాగంగా మంగళవారం 6వ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఉబయదారులుగా రాజేశ్వరి రాజగోపాల్ వజ్రాలపురం వారు అమ్మవారికి అలంకరణలు చేసి వారు మ్రొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులకు అన్నప్రసాదాలు కల్పించారు. చుట్టుపక్కల వారు అమ్మవారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు రాధమ్మ కృష్ణప్ప, ఆలయ కమిటీ సభ్యులు బుస్సా నాగరాజు గౌడ్, రాజేంద్ర నాయుడు, శివలింగయ్య, రామ్మూర్తి నాయుడు, సుబ్బానాయుడు, వేణుగోపాల్ నాయుడు, శంకరయ్య, తులసి, మురళి, ఆలయ మేనేజర్ మొగిలప్ప తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవి అలంకారంలో దర్శనం ఇచ్చిన అమ్మవారు

**కాణిపాకం, పెన్ పవర్ అక్టోబర్ 08 :**

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారి అనుబంధం దేవాలయమైన శ్రీ మణికంఠేశ్వర స్వామి వారి ఆలయం నందు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఈరోజు 6వ రోజు అన్నపూర్ణ దేవి అలంకారంలో దర్శనం ఇచ్చిన అమ్మవారు.



# జాతీయ భద్రతకు బలీయమైన శక్తి భారత వైమానిక దళం...

### హిందూ దేశ సార్వభౌమత్వాన్ని కాపాడే పరాక్రమం.. -వైమానిక యోధుల నిబద్ధతకు నిదర్శనం

### 92 వ ఐఎఫ్ దినోత్సవం నేపథ్యంలో భారత వైమానిక దళం సేవలను కొనియాడిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ

**చిత్తూరు, పెన్ పవర్ అక్టోబర్ 08**

భారత భౌగోళిక వ్యూహాత్మక ప్రకృతి దృశ్యంలో జాతీయ భద్రతకు సంబంధించి, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ బలీయమైన శక్తిగా ఎదిగిందనీ చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. ఇది ప్రపంచంలోనే అత్యంత గౌరవ ప్రదమైన వైమానిక దళాల్లో ఒకటిగా రూపాంతరం చెందిందని ఆయన తెలియజేశారు. భారత వైమానిక దళం. 92వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, మంగళవారం చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.., ఇండియన్ ఎయిర్ ఫోర్స్ భారతదేశానికి అందిస్తున్న అసాధారణమైన భద్రతా సేవలను ఓ ప్రకటనలో కొనియాడారు. భారత వైమానిక దళం 92 సంవత్సరాల ప్రయాణం.., దేశ సార్వభౌమత్వాన్ని కాపాడే పరాక్రమం, ఆవిష్కరణ , తిరుగులేని నిబద్ధతకు నిదర్శనమన్నారు. 1932అక్టోబర్ 8న పురుడు పోసుకున్న ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఏఎఫ్) జాతీయ భద్రతకు సంబంధించి, బలీయమైన స్తంభంగా నిలుస్తుందని తెలిపారు. ఈ రోజు కేవలం క్యాలెండర్‌లోని తేదీ మాత్రమే కాదనీ, ఇది శౌర్యం, త్యాగం మన ఆకాశం, దేశ సార్వభౌమాధికారం కోసం తమ జీవితాలను అంకితం చేసిన లెక్కలేనన్ని వైమానిక యోధుల అచంచలమైన నిబద్ధతకు తార్కాణం అన్నారు. ఐఏఎఫ్ అధికారికంగా యునైటెడ్ కింగ్‌డమ్ రాయల్ ఎయిర్ ఫోర్స్‌కు సహాయక దళంగా స్థాపించబడిందని గుర్తు చేసిన చిత్తూరు ఎంపీ, రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో ఐఏఎఫ్ దాని వృత్తిపరమైన సామర్థ్యం, కార్యాచరణ విజయానికి అంతర్జాతీయ గుర్తింపు పొందిందని తెలిపారు. 1945లో, దాని సహకారానికి గుర్తింపుగా, ఐఏఎఫ్ "రాయల్" అనే ఉపసర్గతో గుర్తింపు పొందిందని చెప్పారు. ఇది రాయల్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఏఎఫ్) గా మారిందన్నారు. ఈ శీర్షిక దాని సిబ్బంది ధైర్యసాహసాలకు, . నైపుణ్యానికి నిలువుటద్దమన్నారు. 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం, 1950లో గణతంత్ర స్థాపన తర్వాత, ఉపసర్గ తొలగించబడిందనీ.., ఆ దళం తిరిగి భారత వైమానిక దళంగా పిలువబడిందని గుర్తు చేశారాయన. ఈ పరివర్తన ఐ ఏ ఎఫ్ కోసం స్వీయ-విశ్వాసం, జాతీయ గుర్తింపు, కొత్త యుగాన్ని గుర్తించిందని ఆయన తెలియజేశారు. సంస్థ దాని సామర్థ్యాలు, వ్యూహాత్మక ప్రాముఖ్యత రెండింటిలోనూ గణనీయంగా అభివృద్ధి చెందిందన్నారు. మొత్తం 689,000 మంది సిబ్బందితో, ఐఏఎఫ్ వైమానిక ఆధిపత్యం, ప్రపంచ



సమ్మె, వేగవంతమైన గ్లోబల్ మొబిలిటీ, ఇంటెలిజెన్స్, నిఘా, కమాండ్ అండ్ కంట్రోల్‌తో సహా వైమానిక శక్తికి సంబంధించిన అన్ని అంశాలకు మద్దతుగా నిలిచేలా రూపొందించినట్లు పేర్కొన్నారు. వరదలు, భూకంపాలు, తుఫానుల వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయాన్ని అందించడం, విపత్తు సహాయక చర్యలలో ఈ దళం చురుకుగా పాల్గొంటోందన్నారు. విమానాలను, సిబ్బందిని ప్రభావిత ప్రాంతాలకు త్వరగా మోహరించే ఐఏఎఫ్ సామర్థ్యం లెక్కలేనన్ని మంది ప్రాణాలను కాపాడిందనీ, అవసరమైన సమయాల్లో దేశానికి సేవ చేయడంలో దాని నిబద్ధతను ప్రదర్శించిందని చెప్పారు. ఈ మానవతా మిషన్లు దేశ నిర్మాణంలో ఐ ఏ ఎఫ్ విస్తృత పాత్రను ప్రజల సంక్షేమం కోసం దాని అంకితభావాన్ని ప్రతిబింబిస్తాయన్నారు. ఐఏఎఫ్ తన ర్యాంకుల్లో లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడంలో కూడా గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. మహిళలను పోరాట పాత్రల్లోకి ప్రవేశపెట్టడం అనేది మారుతున్న సామాజిక నిబంధనలను కలుపుకుపోవడానికి ఐఏఎఫ్ నిబద్ధతను ప్రతిబింబించే ఒక సంచలనాత్మక పరిణామమన్నారు. అవనీ చతుర్వేది, భావనా ??కాంత్ , మోహనా సింగ్ వంటి అగ్రగామి మహిళా పైలట్‌లు అద్దాల పైకప్పులను పగలగొట్టారని ప్రసాదరావు గుర్తు చేశారు. భవిష్యత్ తరాల మహిళలను విమానయాన రక్షణలో వృత్తిని కొనసాగించడానికి ఇవి ప్రేరణగా నిలుస్తాయన్నారు. వారి సహకారం ఐఏఎఫ్ సామర్థ్యాలను పెంచడమే కాకుండా సాంప్రదాయకంగా పురుష - ఆధిపత్య రంగాలలో మహిళల బలం, స్థితిస్థాపకతకు నిదర్శనంగా కూడా ఉపయోగపడుతుందన్నారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ తన సామర్థ్యాలను ఆధునీకరించడం, విస్తరించడం కొనసాగిస్తున్నందున, దాని స్వయం - విశ్వాసంపై దృష్టి పెట్టడం చాలా కీలకమవుతుందన్నారు. భారత ప్రభుత్వంచే నిర్వహించబడుతున్న "ఆత్మనిర్భర్ భారత్" చొరవ, రక్షణలో స్వదేశీ ఉత్పత్తి, సాంకేతిక పురోగతి, ప్రాముఖ్యతను నొక్కి చెబుతోందన్నారు. అధునాతన విమానాలు, ఆయుధ వ్యవస్థలు, సహాయక పరికరాలను అభివృద్ధి చేయడానికి, కొనుగోలు చేయడానికి ఐఏఎఫ్ దేశీయ పరిశ్రమలతో సహకారాన్ని చురుకుగా కొనసాగిస్తోందని ఆయన తెలిపారు. స్వావలంబన వైపు ఈ మార్పు కార్యాచరణ సంసిద్ధతను పెంపొందించడమే కాకుండా భారతదేశ రక్షణ తయారీ రంగాన్ని బలపరుస్తుందన్నారు, ఉద్యోగాలను సృష్టిస్తుందనీ.., ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందన్నారు. ఐఏఎఫ్ స్ఫూర్తిని కలిగి ఉంటాయని, అలాగే సేవా, త్యాగం, విలువలను నిలబెట్టడానికి భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తాయని ప్రసాదరావు తెలిపారు. భారత వైమానిక దళం పితామహుడిగా తరచుగా పిలువబడే ఎయిర్ మార్షల్ సుబ్రొతో ముఖర్జీ వంటి మార్గదర్శకుల వారసత్వం నేటికీ ప్రతిధ్వనిస్తూనే ఉందని గుర్తుచేసిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ, దేశం పట్ల దృష్టి, నాయకత్వం, అచంచలమైన నిబద్ధత, ప్రాముఖ్యతను గుర్తుచేస్తుందన్నారు. భారతీయ ఆకాశాన్ని రక్షించడంలో భారత వైమానిక దళానికి పెరుగుతున్న ప్రాముఖ్యతను అతిగా చెప్పలేమన్నారాయన. స్వావలంబన, ఆధునీకరణ, మానవతావాద ప్రయత్నాలపై దృష్టి సారించడంతో పాటు భవిష్యత్ సవాళ్లను ఎదుర్కోవడానికి భారత వైమానిక దళం సిద్ధంగా ఉందన్నారు.

# కనిగిరి మున్సిపాలిటీకి త్వరలో రామతీర్థం సాగర్ నీరు

– చినారికట్ల వద్ద పంప్ హౌస్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి – నీటి ఎద్దడిని నివారించడమే ఉగ్రన్న ఆశయం





**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, అక్టోబర్ 8**

రామతీర్థం సాగర్ నీరు కనిగిరి మున్సిపాలిటీకి నెల రోజుల్లో రానున్నట్లు కనిగిరి శాసనసభ్యులు డా.ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. మంగళవారం చినారికట్ల వద్ద గల పంప్ హౌస్ ను ఆయన పరిశీలించారు. గత 3, 4 ఏళ్లుగా కనిగిరి మున్సిపాలిటీకి సాగర్ నీటి సరఫరా నిలిచిపోయింది. సాగర్ నీరు దర్శి కెనాల్ నుంచి చినారికట్ల పంప్ హౌస్ ద్వారా కనిగిరి మున్సిపాలిటీకి నీటి సరఫరా జరిగేది. గత కొన్నేళ్లుగా ఈ పథకం నిలిచిపోగా ఎమ్మెల్యే డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి దృష్టి సారించారు. చినారికట్ల వద్ద గల పంప్ హౌస్ మోటార్స్, మరియు పైప్ లైన్ పనులు చేపడుతున్నారు. 2 నూతన మోటార్లు ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు పునుగొడు రోడ్డులో గల పంప్ హౌస్ నుంచి మున్సిపాలిటీకి నీటి సరఫరా చేస్తున్నారు. చినారికట్ల పంప్ హౌస్, పైప్ లైన్ పనులు పూర్తి అయితే కనిగిరి మున్సిపాలిటీకి సాగర్ నీరు సరఫరా జరుగుతుంది. కనిగిరి నియోజకవర్గంలో నీటి ఎద్దడిని శాశ్వతంగా నివారించే దిశగా శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారు.

## సంతానలక్ష్మీ అవతారంలో శ్రీమలాలమ్మతల్లి దర్శనం



**పలమనేరు అక్టోబరు 08,(పెన్ పవర్):**

గంగవరం మండలంలోని మేలుమాయి రోడ్డు ప్రక్కనే వెలసిన శ్రీమలాలమ్మ దేవస్థానం నందు దేవీ నవరాత్రుల సందర్భంగా మంగళవారం అమ్మవారికి అభిషేకం అలంకరణలతో సంతానలక్ష్మి అవతారంతో దర్శనమిచ్చారు. అనంతరం అమ్మవారికి పూజలు జరిపి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఇందులో మేదర సంఘం సభ్యులు చంద్రప్ప, శ్రీనివాసులు, రామచంద్ర, వెంకటరమణ,మునుస్వామి,నరసింహ, పిచ్చికి మల్లేష్, బసవరాజు, శ్రీకాంత్ మరియు భక్తులు మేదర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి

పొలం పిలుస్తుంది కార్యక్రమం.

ఏవో షేక్. మహమ్మద్ .





**అర్ధవీడు, అక్టోబరు 08,(పెన్ పవర్)**

రైతులు రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలని వ్యవసాయ శాఖ అధికారి మహమ్మద్ తెలిపారు. అర్ధవీడు మండలంలోని మాగుటూరు కాకర్ల గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ మాట్లాడుతూ రసాయన ఎరువులు వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువులు వాడి నేల యొక్క భూసారాన్ని కాపాడుతూ ఆరోగ్యవంతమైన పంటలు పండించాలని తెలిపారు. సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్ మాట్లాడుతూ పచ్చి రొట్టె ఎరువులు వాటి ఉపయోగాలు పంటలకు ఎరువులు వాడాలో వివరంగా తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణ అధికారి శేషగిరి మాట్లాడుతూ ఉద్యాన శాఖలోని పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## సెల్ పాయింట్ యూనియన్ ఏర్పాటు

**పెన్ పవర్ పామూరు అక్టోబర్ 08**

పట్టణంలోని సెల్ పాయింట్ యూనియన్ ఏర్పాటు కార్యక్రమం సిఐటియు ఆధ్వర్యంలో సిపిఎం కార్యాలయం నందు మంగళవారం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు సిఐటియు మండల అధ్యక్షుడు ఎస్.కె మస్తాన్, సిఐటియు మండల కార్యదర్శి కొమ్మలంపాటి మాలాద్రి, సెల్ పాయింట్ మండల అధ్యక్షులు కే ప్రసాద్ , కార్యదర్శి మహేష్, కోశాధికారి ఏల్చూరి సాయి, ఉపాధ్యక్షుడు రాము , ఉప కార్యదర్శి ఎస్కే షబ్బీర్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా పలువురు సెల్ పాయింట్ అధినేతలు మాట్లాడుతూ సెల్ పాయింట్ యూనియన్ వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలియజేశారు. అంతేకాకుండా హోల్సేల్ వ్యాపారస్తులు యూనియన్ లో లేనివారికి సరకు అమ్మకూడదని ప్రధాన సమస్యగా తెలియజేశారు. హోల్ సేల్ రేట్లకు ఫ్యాన్సీ షాపులు , ఇతరత్రా షాపులకు సెల్ ఫోన్ సామాన్లు ఇచ్చిన షాప్ యజమాని పై చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజయ్, రాము, ప్రశాంత్, ఎంవి మహేష్, షబ్బీర్, ఏల్చూరి సాయి, వరప్రసాద్ , నాగూర్, నరేష్, దుర్గా, చైతన్య, ప్రకాష్ , నాగూర్ , మోహన్,సెల్ పాయింట్ వర్కర్లు , షాప్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.




## పెద్ద ఓబినేనిపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది

గిద్దలూరు ఏడీఏ బాలాజీ నాయక్





**బేస్తవారిపేట, పెన్ పవర్ అక్టోబర్ 8:**

మండలంలోని పెద్ద ఓబినేనిపల్లి మరియు చిన్న ఓబి నేనిపల్లి గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డి బాలాజీ నాయక్ పంట పొలాల సందర్శన నిర్వహించారు. అనంతరం బాలాజీ నాయక్ మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లో సాగుచేసిన వరి సాగులో ఖరీఫ్లో ఒక చదరపు మీటర్ కు 33 మొక్కల సాంద్రత ఉండేటట్లు నాట్లు వేసుకున్నట్లయితే వరిలో ఆశించిన దిగుబడులు వస్తాయని తెలియజేసినారు. వరి నాటిన తర్వాత మూడు రోజులకు తూర్పు పడమర దిశలో ప్రతి రెండు మీటర్లకు ఒక అడుగు చొప్పున కాలిబాటలు తీయాలని తెలియజేసినారు. ఈ కాలిబాటను తీయటం వలన గాలి మరియు సూర్యరశ్మి ప్రసరణ బాగా జరిగి చీరపీడల ఉధృతి తగ్గుతుందని అలాగే ఎరువులు మరియు పురుగుమందులు చల్లుకొనుటకు బాగా వీలుగా ఉంటుందని తెలియజేసినారు. వరి పొలాల్లో అక్కడక్కడ జింకు లోకము గమనించడం జరిగింది. దీని నివారణకు జింక్ సల్ఫేట్ ఐదు గ్రాములు ఒక లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలని తెలియజేసినారు. ఆకు చుట్టు పురుగు నివారణకు కెల్డాన్ రెండు గ్రాములు ఒక లీటర్ నీటికి చొప్పున పిచికారి చేసుకొని ఆకు చుట్టు పురుగును నివారించవచ్చునని తెలియజేసినారు.ఉద్యానవన శాఖ అధికారిని డి శ్వేత మాట్లాడుతూ బత్తాయి తోట రైతులకు ప్యాక్ హౌస్ ఏర్పాటు చేసుకున్నట్లయితే దానికిగాను రెండు లక్షల రూపాయలు రాయితీ వస్తుందని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డి బాలాజీ నాయక్ , పెద్ద ఓబినేనిపల్లి సర్పంచ్ ఓబిలిబోయిన ఆదిలక్ష్మి, పట్టు పరిశ్రమ శాఖ టీఏ డివి శివరామయ్య , పశుసంవర్ధక శాఖ సిబ్బంది బండ్లమూడి శిరీష , గ్రామ వ్యవసాయ సహాయకుడు ఏ శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణాధికారి ఎన్ ఆది గణేష్ మరియు గ్రామ రైతులు పాల్గొనటం జరిగింది.

## శ్రీ వాసవి దేవి శరన్నవరాత్రి ఉత్సాహాలు

ఆరవ రోజు పార్వతీదేవి గా దర్శనం



**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 8**

శరన్నవరాత్రి మహోత్సవాల్లో ఆరవరోజు వాసవికన్యకా పరమేశ్వరి పార్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు అమ్మవారు వివిధ రూపాల్ని ధరించి దుష్ట సంహారం చేసింది. భక్తుల అభీష్టాలను నెరవేర్చే మంగళ గౌరిగా పార్వతీ దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఈ సంధర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రజల సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అర్జీలు సమర్పించి వాటి పరిష్కారానికి సహకరించాలి.

మీకోసం కార్యక్రమానికి అందిన ఐదు అర్జీలు –కొమరోలు తాసిల్దార్ డి. భాగ్యలక్ష్మి.



**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 7**

కొమరోలు లోని తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం ప్రజావేదిక కార్యక్రమానికి ఐదు అర్జీలు అందాయి తాసిల్దార్ దేవరశెట్టి భాగ్యలక్ష్మి అధ్యక్షతన ప్రతి సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నది. ఆ కార్యక్రమానికి మండలంలోని పలు శాఖల అధికారులు హాజరవుతున్నారు. కాగా ఈ నెల ఏడవ తేది సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి 5 అర్జీలు అందాయని తాసిల్దార్ భాగ్యలక్ష్మి పెన్ పవర్ ప్రతినిధికి తెలిపారు. వాటిలో మృతి చెందిన తన భర్త పేరుపై రెడ్డి చర్ల ఇలాకాలో ఉన్న పట్టాదారు పుస్తకాన్ని తన పేరుపై బదిలీ చేయాలని కోరుతూ మొగల్ ముబీనా అనే మహిళ అర్జీ సమర్పించారు. తన పట్టాదారు పాస్ పుస్తకంలో మరో రెండు సెంట్లు నమోదు చేయాలని రాజుపాలెం పంచాయతీలోని రౌతు పల్లి గ్రామానికి చెందిన లక్ష్మయ్య అనే రైతు అర్జీ సమర్పించారు. తాను విక్రయించిన పొలం విస్తీర్ణానికి అదనంగా కొనుగోలుదారుడు తన పాస్ పుస్తకంలో నమోదు చేయించుకున్నాడని అందువలన పరిశీలించి తనకు న్యాయం చేయాలని ఎన్ బొంతపల్లి గ్రామానికి చెందిన ఈశ్వర్ రెడ్డి అనే రైతు అర్జీ సమర్పించారు .కాగా మరో రెండు అర్జీలు కూడా అన్యాయని తాసిల్దార్ భాగ్యలక్ష్మి తెలిపారు. ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మీకోసం ప్రజా వేదిక కార్యక్రమం ప్రతి సోమవారం నిర్వహిస్తున్నదని , కావున మండలంలోని ప్రజలు, రైతులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను అర్జీల రూపంలో ప్రతి సోమవారం కొమరోలు తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న మీకోసం కార్యక్రమంలో అందజేసి సమస్యల పరిష్కారానికి సహకరించాలని తాసిల్దార్ భాగ్యలక్ష్మి తెలిపారు.

## విద్యుత్ తీగలు తగిలి బాలుడికి తీవ్రగాయాలు!

ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడు తున్న బాలుడు



**పలమనేరు అక్టోబరు 08,(పెన్ పవర్):**

గంగవరం మండల విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి మేలుమాయి పంచాయతీకి చెందిన వెంకటేశ్,ఆశ దంపతుల ఏకైక కుమారుడు సాయి కార్తీక్ (11) ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడు తున్నాడు.నివాసాలపై విద్యుత్ వైర్లు తొలగించాలని గత పది సంవత్సరాలుగా అధికారులను వేడుకొన్నా కనికరించని అధికారులు 50వేల రూపాయలు ఇస్తే మారుస్తామని లేకపోతే ఏమీ చేయలేమని నిర్దాక్షిణ్యంగా సమాధానం ఇచ్చారు. అంత డబ్బులు కట్టలేమని,తమకు దేవుడే దిక్కని ఉండిపోయారు. చివరకు మంగళవారం ప్రమాదవశాత్తు ఆ విద్యుత్ తీగలే తగిలి తమ బిడ్డ తీవ్రగాయాలపాలై ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని ఆ దళిత దంపతులు బోరుమన్నారు. గాయపడ్డ బాలుడిని పలమనేరు ప్రభుత్వఏరియా ఆసుపత్రి నందు చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడు తున్నాడు.దీనికి బాధ్యులు ఎవరని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అన్నూరు ఈశ్వర్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు నివాస ప్రాంతాల మీద ఉన్న కరెంటు వైర్లను వెంటనే మార్చి ప్రజల ప్రాణాలు కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా గాయపడిన సాయి కార్తీక్ కు మెరుగైన వైద్యం ఇప్పించి బాలుడిని ప్రాణాపాయం నుండి కాపాడాలని దానికి అవసరమైన పూర్తి ఖర్చులు నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉద్యోగుల జీతాల నుండి ఖర్చు పెట్టాలని అన్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత ఉన్నత అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని నిర్లక్ష్యం వ్యవహరించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

## మోహిని దేవి అలంకారంతో దర్శనమిచ్చిన వాసవి మాత





**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 8**

దసరా నవరాత్రుల ఉత్సవాలు కొమరోలులో ఘనంగా జరుగుతున్నాయి. ఆ సందర్భంగా ఆలయాన్ని ఆలయ ప్రాంగణాన్ని, ప్రధాన వీధులను రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ప్రతిరోజు వాసవి మాతను రోజుకొక అలంకారంతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. మంగళవారం వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో నిర్వహించిన కుంకుమార్చన పూజ కార్యక్రమానికి ఆర్యవైశ్యులు దంపతులుగా హాజరుకాగా, వేద పండితులు హరి కుమార శర్మ పూజలు నిర్వహించారు .అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు .సాయంత్రం వాసవి మాతను మోహిని దేవి అలంకారంతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు .దేవీ నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం సాయంత్రం ఆర్యవైశ్య యువతులు మహిళలు కొమరోలు లోని ఆంజనేయస్వామి ఆలయ కూడలిలో ప్రధాన ఆర్ఎన్బి రోడ్డుపై కోలాటం నిర్వహించారు.కోలాటం తిలకించేందుకు భారీగా ప్రజలకు రావడంతో దాదాపు అరగంట పాటు ట్రాఫిక్ అంతరాయం కలిగింది. దీనితో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. రాత్రి 8 గంటల నుంచి తోటోత్సవం నిర్వహించారు. ఆ కార్యక్రమానికి వాసవి మాతకు పోలేపల్లి సుబ్రహ్మణ్యం కోటేశ్వరమ్మ దంపతులు పట్టు చీర సమర్పించగా ,తోటోత్సవానికి రాచమల్లు జయశంకర్ లీలావతి దంపతులు పూలు సమర్పించారు. తోటోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య యువతీ యువకులు ప్రదర్శించిన వేషాధారణలు పలువుని ఆకట్టుకుని ఆకర్షించాయి. దేవీ నవరాత్రుల ఉత్సవాల కార్యక్రమాలను వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవస్థానం అధ్యక్షులు తుమ్మల పెంట వెంకట రమణయ్య ,ఉపాధ్యక్షులు తాళ్లపల్లి వెంకట సుధాకర్ రావు, పోలేపల్లి ప్రసాద్, కోశాధికారి పోలేపల్లి ప్రవీణ్ కుమార్, తదితరులు పర్యవేక్షించారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మునిసిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు...

### పారిశుద్ధ్య పనుల నిర్వహణ పై నిరంతర పర్యవేక్షణ ఉంటుంది..

### పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలి







**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 08**

పట్టణంలో మంగళవారం మునిసిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు విస్తృతంగా పర్యటించారు. వార్డుల్లో జరుగుతున్న పారిశుధ్య పనులు . ప్రధాన వీధులు క్లినింగ్,వార్డుల్లో చెత్త సేకరణ వంటి కార్యక్రమాలను ప్రత్యేకంగా పర్యవేక్షించారు,ముందుగా ప్రతి రోజు వేసే హాజరు పట్టికను పరిశీలించారు,తదుపరి వారు పని చేసే ప్రాంతాల్లో స్వయంగా ఆయన వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీహరి బాబు మాట్లాడుతూ పారిశుధ్య పనుల పట్ల అలక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,పారిశుధ్యం పనుల నిర్వహణ పై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని ,విధులలో శానటరీ ఇనస్పెక్టర్ లు, సచివాలయ, సెక్రటరీ లు, మేస్త్రులు, ఆయా ప్రాంతాలలో పారిశుధ్య పనులను బాధ్యతగా సమర్ధవంతంగా నిర్వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు, ఫిర్యాదులు రాకుండా విధులు నిర్వర్తించాలని శానిటరీ ఇన్స్పెక్టర్లకు ఆదేశించారు.

## ఎన్.ఆర్.అండ్ పి.యం. హై స్కూల్ గ్రౌండ్స్‌లో వాకింగ్ ట్రాక్‌ని ఏర్పాటు చేయాలి

### చీరాల ఎన్.ఆర్.అండ్ పి.యం. హై స్కూల్ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పోలుదాసు రామ కృష్ణ



**చీరాల, అక్టోబర్ 08, పెన్ పవర్**

చీరాల ఎన్.ఆర్.అండ్ పి.యం. హైస్కూల్ గ్రౌండ్స్ లో 12 అడుగుల వాకింగ్ ట్రాక్ ని ఏర్పాటు చేయాలని,ప్రజా ప్రతి నిధులకు, అధికారులకు, చీరా ల ఎన్.ఆర్.అండ్ పి.యం. హై స్కూల్ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పోలుదాసు రామ కృష్ణ విజ్ఞప్తి చేశారు. హైస్కూల్ గ్రౌండ్స్ నందు, ఆరోగ్యం కొరకు ఉదయం,సాయంకాలం వేళల్లో మహిళలు, పురుషులు వంద ల సంఖ్యలో నడక సాగిస్తుంటా రన్నారు. చీరాల పట్టణంలో ఉ న్న ఏకైక గ్రౌండ్ ఎన్.ఆర్. అండ్ పి.ఎం. హైస్కూల్ గ్రౌండ్ మాత్ర మే నన్నారు. కానీ వర్షం పడితే నీరు నిలవడం, బురదగా వుం డి, నడవటానికి వీల్లేకుండా ఉంటుందన్నారు. ఇంత వరకు వాకింగ్ ట్రాక్ లేదని,వాకింగ్ కి వచ్చే ప్రజలు తీవ్ర యిబ్బంది పడుచున్నారు.అలానే వాలీ బాల్, ఫుట్ బాల్ ఆడే క్రీడా కారులు కూడా ఇబ్బంది పడు తున్నారన్నారు. కావున అధికా రులు, ప్రజా ప్రతినిధులు స్పం దించి, 12 అడుగుల వాకింగ్ ట్రాక్ ని ఏర్పాటు చేయాలని కోరారు.

## కొనకనమిట్ల విస్తరణ అధికారిగా శ్రీదేవి బాధ్యతలు



**కొనకనమిట్ల పెన్ పవర్ అక్టోబర్ 8**

కొనకనమిట్ల మండల విస్తరణ అధికారిగా జి.శ్రీదేవి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటివరకు ఇక్కడ విస్తరణ అధికారిగా విధులు నిర్వహించిన జనార్ధన్ ముండ్లమూరు బదిలీ అయ్యారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సాధారణ బదిలీలలో భాగంగా కొనకనమిట్ల విస్తరణ అధికారిగా శ్రీదేవి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా విస్తరణ అధికారి శ్రీదేవికి పలువురు మండల అధికారులు శుభాకాంక్షలు తెలియచేసారు.

## కరెంట్ షాక్‌తో గాయపడ్డ బాలుడిని చిత్తూరుకు రెఫర్ చేసిన వైద్యులు

### పరామర్శించిన జనసైనికులు

**పలమనేరు అక్టోబరు 08,(పెన్ పవర్)**

పలమనేరు వందపడకల ఆసుపత్రి ప్రభుత్వ వైద్యులు ఇచ్చిన సమాచారం మేరకు, గంగవరం మండలం మేలుమాయి గ్రామం నందు సాయికార్తీక్ (11)ఆడుకుంటుండగా విద్యుత్ ఘాతమై తీవ్ర గాయాల పాలవడంతో వారి కుటుంబీకులు పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడం జరిగింది.ప్రాథమిక వైద్యం అందజేసి మెరుగైన వైద్యం కోసం చిత్తూరు ఆసుపత్రికి తరలించడం జరిగిందని వైద్యులు తెలిపారు.కాగా జనసేన పార్టీ జిల్లా నాయకులు పూల చైతన్య ఆధ్వర్యంలో వైద్యులతో మాట్లాడి బాలుడికి మెరుగైన వైద్యం చేయించాలని కోరారు.ఇందులో నాయకులు చందు,మోహన్, సుందర్,సుబ్బు తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఐసీఐసీఐ బ్యాంకు కుంభకోణంలో ప్రతి బాధితుడికి న్యాయం జరగాలి : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 08:**



సంచలనంగా మారిన ఐసీఐసీఐ బ్యాంకు కుంభకోణంలో నష్టపోయిన ప్రతిఒక్క బాధితుడికి న్యాయం జరగాలని డిమాండ్ చేశారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. మాజీ మేనేజర్, గోల్డ్ అప్రైజర్ కలసి కోట్లాది రూపాయలకు మోసం చేస్తుం టే బ్యాంకు యంత్రాంగం కళ్లు మూసుకుందా అని ఆయన అగ్రహం వ్యక్తం చేశారు. మొదట చిలకలూరిపేట అనుకుంటే నరసరావుపేటలోనూ ఇదే తరహా మోసం వెలుగుచూడడం, అదే మేనే జర్ విజయవాడలోనూ పనిచేయడంతో అక్కడ ఇంకా ఏం చేసి ఉంటారనే అనుమానలు కలుగు తున్నాయన్నారు. ఇదే విషయంపై మంగళవారం మీడియాకు లేఖ విడుదల చేశారు ప్రత్తిపాటి. ఇంటిదొంగలే కోట్లు కొల్లగొట్టిన ఈ కేసులో సీబీఐ విచారణ కూడా జరిపించాల్సిన అవసరం ఉం దన్నారు. బ్యాంకులో మాయం అయిన బంగారం, ఫిక్సడ్ డిపాజిట్లకు సంబంధించి ప్రతి పైసా ఖాతాదారులకు తిరిగివ్వాలని స్పష్టం చేశారు. అందుకు సంబంధించి నిర్దుష్టమైన హామీ ఇవ్వడ ంతో పాటు, నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. అసలు ఇంతపెద్దమొత్తంలో మోసం జరిగే వరకు బ్యాంకు ఉన్నతాధికారుల పసిగట్టకుండా ఉండడం విచారకరం అన్నారు ప్రత్తిపాటి. సాధారణంగా ప్రతిబ్యాంకులో బంగారానికి సంబంధించి ఆడిట్ జరుగుతుందని.... కానీ ఈ కేసులో అలా ఆడిట్ జరగలేదా.... లేదంటే ఆ పై స్థాయివాళ్లు కూడా కుమ్మక్కయ్యారా అనే ప్రశ్నలకు బ్యాంకు సమాధానం చెప్పా లన్నారు. నమ్మకంగా, భద్రంగా ఉంటాయని బ్యాంకుల ను ఆశ్రయిస్తే అక్కడ కూడా ఇలా జరిగితే ఎలా ఆలోచించుకోవాలని సూచించారు. డిపాజిట్లు, రుణాలకు సంబంధించి రశీదులపై ఏమైనా అనుమానాలుంటే ఆయాతేదీల సీసీ ఫుటేజీలను పరిశలించి అయినా బాధితులకు న్యాయం చేయాలి తప్ప, నష్టపోయిన వారిని మరింత ఇబ్బంది పెట్టొద్దని విజ్ఞప్తి చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో బాధ్యులైన అధికారులపై తక్షణం క్రిమినల్ కేసులు నమోదుచేసి అరెస్టు చేయాలని, మరొక్కసారి ఇలాంటివాటికి అస్కారం లేకుం డా సరిదిద్దుకోవాలని స్పష్టం చేశారు.

## దోపిడికి పాల్పడుతున్న ఐదుగురు సభ్యుల దొంగల ముఠా అరెస్ట్...

### చాకచౌక్యంతో కేసును చేధించిన రూరల్ సీఐ బి సుబ్బానాయడు, సిబ్బందికి డీఎస్పీ అభినందనలు



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 08 :**

ఆటోల్లో ప్రయాణికుల్లా ప్రయణిస్తూ , ప్రయాణికులను మభ్యపెట్టి మూడు బిల్లలాట ఆడించి, వారి నుంచి డబ్బులు, విలువైన వస్తువులు దోపిడి చేసే ఐదుగురు సభ్యులున్న దొంగల ముఠాను రూరల్ సీఐ బి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో మంగళవారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రూరల్ పోలీసు స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నరసరావుపేట డీఎస్పీ కె నాగేశ్వరరావు వివరాలను వెల్లడించారు. సెప్టెంబర్ 28వ తేదీ బాపట్ల జిల్లా మార్టూరు మండలం నాగరాజుపల్లి తండాకు చెందిన బానావతు రాంబాబు నాయక్, రామావత్ బాబునాయక్‌తో కలసి చిలకలూరిపేట గొర్రెల మండిలో తన 16 పొట్టేళు అమ్మారు తద్వారా వచ్చిన రూ. 1,15లక్షలను తీసుకొని స్వగ్రామానికి వెళ్లటానికి ఆటో కోసం ఎదురు చూస్తున్నారు. దొంగల ముఠా పథకం ప్రకారం వీరిని ఆటోలో ఎక్కించుకొని మార్గ మధ్యలో మూడు బిల్లల ఆట ఆడించారు. వారి వద్ద నుంచి రూ. 17,500 లాక్కొని రామచంద్రాపురం పరిధిలోని మంగళపాలెం డొంక వద్ద ఆటోనుంచి నెట్టివేసి పరారయ్యారు. ఈవిషయంపై బాధితుడు రాంబాబు నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పల్నాడు జిల్లా ఎస్పీ కె శ్రీనివాసరావు ఆదేశాలతో నరసరావుపేట డీఎస్పీ కె నాగేశ్వరరావు పర్యవేక్షణలో రూరల్ సీఐ బి సుబ్బానాయడు ఆధ్వర్యంలో ప్రత్యేక బృంధాలను ఏర్పాటు చేశారు. మంగళవారం చిలకలూరిపేట మండలం కావూరు వద్ద ఉన్న నాదెండ్ల మండలం సాతులూరుకు చెందిన బండారు ఏడుకొండలు, అదే గ్రామానికి చెందిన శివరాత్రి నాగేంద్రబాబు, జట్టిపాటి నాగరాజు, జెట్టిపాటి శ్రీను ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ 16వేలను రికవరీ చేశారు. నిందితులైన వీరిపై నరసరావుపేట, పిడుగురాళ్ల, అద్దంకి తదితర ప్రాంతాలలోనూ కేసులు నమోదై ఉన్నాయని డీఎస్పీ నాగేశ్వరరావు తెలిపారు. ఫిర్యాదు దారులు నిజాయితీగా వ్యవహరించాలి..కె నాగేశ్వరరావు, నరసరావుపేట డీఎస్పీ.. ఈ కేసులో ఫిర్యాదు దారుడు తన వద్ద నుంచి ముద్దాయిలు రూ. 1.15లక్షలు కాజేశారని ఫిర్యాదు చేశాడని, అనంతరం విచారణలో రూ. 17,500 మాత్రమే దోపిడి జరిగినట్లు తెలిందని డీఎస్పీ నాగేశ్వరావు తెలిపారు.. ఫిర్యాదు చేసే క్రమంలో ఫిర్యాదు దారులు నిజాయితీగా వ్యవహరించి జరిగిన విషయాన్ని, పోగొట్టుకున్న సొమ్ము వివరాలు అందజేయాలని సూచించారు. అలా కాని పక్షంలో పోలీసుకు తప్పుడు సమాచారంతో ఫిర్యాదు చేస్తే వారిపై కూడా చర్య తీసుకొనే అవకాశం ఉందన్నారు. ఈ కేసును చాకచౌక్యంగా దర్యాప్తు చేసి దొంగలను పట్టుకున్న రూరల్ సీఐ బి సుబ్బానాయడు,రూరల్ ఎస్ ఐ జి.అనిల్ కుమార్, పిఎస్ ఐ శివ రామ కృష్ణ, ఏ ఎస్ ఐ లు డి. రోసిబాబు, హెచ్ సీ దేవరాజు, పి సి ఎస్ ,ఎం.ఇర్మియ మరియు అశోక్, కొరివి మధు బాబు తదితర సిబ్బందిని డీఎస్పీ కె నాగేశ్వరరావు అభినందించారు.

### సనాతన ధర్మ పరిరక్షకుడిగా

# జనసేన అధినేత పవన్‌కళ్యాణ్

### హిందూ ధర్మ పరిరక్షణకు సిద్దం కావాలి..-పవన్‌కళ్యాణ్‌పై విమర్శలు సిగ్గు చేటు

### జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర- కో కన్వీనర్ పెంటేల బాలాజి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 08 :**

సనాతన ధర్మ పరిరక్షకుడిగా గతంలో ఎవరు చేయని సాహసాన్ని డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేశారని, దాన్ని హర్షించి, స్వాగతించాల్సింది పోయి విమర్శలకు దిగడం సిగ్గుచేటని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర- కో కన్వీనర్ పెంటేల బాలాజి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ సనాతన ధర్మం అంటే, హిందూ ధర్మాన్ని పరిరక్షించుకోవడం.. అలాగని, అన్యమతాలను ద్వేషించడం సనాతన ధర్మం తాలూకు ఉద్దేశం కానే కాదని. పవన్ కళ్యాణ్ తిరుపతిలో వారాహి సభ ద్వారా, వారాహి డిక్లరేషన్ ప్రకటించారని గుర్తు చేశారు. . అందులో ప్రతి అంశమూ సనాతన ధర్మం చుట్టూనే ప్రస్తావించబడిందని, . సనాతన ధర్మ పరిరక్షణకు ఇంతకంటే మంచి డిక్లరేషన్, దేశంలో ఇంకెవరూ చూపించలేరని కొనియాడారు.

**నమ్మిన సిద్ధాంతం కోసం చివరివరకు...**

ఎన్ని ఇబ్బందులు పడుతున్నా ఇంతవరకు పవన్ కళ్యాణ్ మాదిరిగా గొంతెత్తి ప్రశించలేదని , సనాతన ధర్మ పరిరక్షకుడిగా గతంలో ఎవరు చేయని సాహసాన్ని పవన్ కళ్యాణ్ చేశారని వెల్లడించారు. సనాతన ధర్మం పట్ల దేశంలో అనుసరిస్తున్న అణచివేత వైఖరి ఉందని, అందుకే, సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు కోసం పవన్ కళ్యాణ్ ప్రశ్నించారని పేర్కొన్నారు.దీన్ని రాజకీయం చేస్తున్నారని, పవన్ కళ్యాణ్‌పై విమర్శలు ఎక్కుపెడుతున్నారని వెల్లడించారు. రాజకీయాల్లోకి వచ్చిన దగ్గర్నుంచి, డిప్యూటీ సీఎం అయ్యేవరకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మీద ఎన్నెన్నో విమర్శలు.. ఏవేవో జుగుప్సాకరమైన వ్యాఖ్యలు.. అన్నిటినీ, ఆయన తట్టుకుని నిలబడ్డారని గుర్తు చేశారు. ఓ ముఖ్యమంత్రి సిగ్గూ ఎగ్గూ లేకుండా బహిరంగ సభల్లో, పవన్ కళ్యాణ వ్యక్తిగత జీవితంపై జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేయడం చూశామని గుర్తు చేశారు. అయినా పవన్ కళ్యాణ్ వెనకంజ వేయలేదని, నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు నిలబడతారని వెల్లడించారు. సనాతన ధర్మంపై జరిగిన, జరుగుతున్న రాజకీయ దాడిని కూడా పవన్ కళ్యాణ్ పేర్కొన్నారని గుర్తు చేశారు. విమర్శలు మాని మేధావులు అనుకుంటున్న వారు పవన్ కళ్యాణ్ పేర్కొన్న అంశాలపై నిర్మాణాత్మక చర్చ జరగాలని, సనాతన ధర్మాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ప్రతిన పూనాలని కోరారు.

## మున్సిపల్ షాపుల వేలం పాట వాయిదా...



చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 08

నేడు జరగవలసిన మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌ల షాపులు వేలంపాట... వాయిదా పడటం జరిగిందని మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు తెలిపారు. మరొక నాలుగు షాపులు కూడా ఖాళీ అవుతున్నట్లు మొత్తం కలిపి పాట నిర్వహిస్తామని తదుపరి పాట ఎప్పుడు జరుగుతుందో పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తామని ఆయన తెలియజేశారు.

## లారీ మోటార్స్ అసోసియేషన్ జిలానీ ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రిలో మొక్కలు నాటే కార్యక్రమం

### ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన డి.సి.హెచ్.ఎస్.ప్రభావతి





**పలమనేరు అక్టోబరు 08 (పెన్ పవర్):**

పట్టణంలోని ఏరియా ఆసుపత్రికి పలమనేరు లారీ మోటార్స్ అసోసియేషన్ అధ్యక్షులు జిలాని 120 వివిధ రకాల మొక్కలను అందించారు.బుధవారం ఆయన నిమ్మ,ఉసిరి, రావి,కానుగ,నేరేడు మొక్కలను అందజేయగా వాటిని ఆసుపత్రి సూపరిండెంట్ మమతారాణి,ఆర్.ఎం.ఓ.శారద,జిల్లా టీబి అధికారి,వైద్యులు యుగంధర్ లచే ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన డి.సీ.హెచ్.ఎస్.డాక్టర్ ప్రభావతి పట్టణంలోని వంద పడకల ఏరియా ఆసుపత్రిని బుధవారం డిసిహెచ్ఎస్ డాక్టర్ ప్రభావతి ఆకస్మికతనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా ఆసుపత్రిలోని పలు వార్డులను సందర్శించి అక్కడి స్థితి గతులను పరిశీలించారు.ఈసందర్భంగా ఆమె ఆర్.ఎం.ఓ లకు పలు సూచనలు సలహాలను చేశారు.వైద్యం కోసం వచ్చే రోగులపట్ల స్నేహపూర్వకంగా మెలగాలని అలాగే ప్రసవాలు ప్రభుత్వాసుపత్రి లోనే చేపట్టే విధంగా ప్రత్యేక చర్యలను వైద్యులు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైద్యులతో పాటు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల





**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 8**

పొదిలిలో మంగళవారం నాడు నూతన బస్సులను మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ప్రారంభించారు ఆధునిక సౌకర్యాలు కలిగిన ఇంద్ర సర్వీసు బస్సులను ఆయన లాంఛనంగా ప్రారంభించారు అలాగే ఆయా బస్సులను కొద్దిసేపు ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి స్వయంగా నడిపి, అందరిని ఉత్సాహపరిచారు ప్రయాణికుల సౌకర్యార్థం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆధునిక వసతులు కలిగిన ఇంద్ర సర్వీసు బస్సులను ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని ఎమ్మెల్యే కందుల కోరారు ఈ కార్యక్రమంలో పొదిలి ఆర్టీసీ డిపో మేనేజర్ జె సుందరరావు, సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతోనే రైతులకు దిగుబడి



**పుల్లల చెరువు పెన్ పవర్ అక్టోబర్ 8**

ప్రకృతి వ్యవసాయంను ఆచరించినట్లయితే రైతులు నాణ్యమైన దిగుబడులు పొందవచ్చని ఏపీసీఎన్ ఎఫ్ సిబ్బంది ఎం.కాశయ్య అన్నారు.మండల కేంద్రమైన పుల్లల చెరువు,గంగవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం జరిగింది.ఈ సందర్భంగా ఏపీ సీఎన్ ఎఫ్ సిబ్బంది కాశయ్య మాట్లాడుతూ,రైతులందరు ప్రకృతి వ్యవసాయాన్ని ఆచరించి నాణ్యమైన దిగుబడులు పొందాలన్నారు. ఘన జీవామృతం,ద్రవ జీవామృతం,బీజామృతం,వేపగింజల కషాయం,అనేక ఇతర కషాయం ల తయారీ విధానాన్ని ఆయన తెలియజేసారు.పుల్లల చెరువు పశువైద్యాధికారి నాగుల్.మీరా మాట్లాడుతూ,పశువులకు గడ్డికోసే యంత్రాలు అందుబాటులో ఉన్నాయని,వీటికి సబ్సిడీ 17వేల రూపాయలు పోను,రైతు 20 వేల రూపాయలు చెల్లించాలన్నారు.వ్యవసాయాధికారి పి.నిర్మలాదేవి మాట్లాడుతూ,నేలలో ఉన్న పోషకాల శాతాన్ని తెలుసుకొని,దాని ప్రకారం ఎరువులు వాడినట్లయితే ఖర్చు తగ్గించడంతో పాటు భూమి నాణ్యతను కాపాడవచ్చని తెలిపారు.టిడిపి మండల కన్వీనర్ పయ్యావుల.ప్రసాద్ మాట్లాడుతూ,అన్ని రకాల పధకాలను,అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ రైతులు అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బడిపాటి.ఓబులేష్, ఎంపిటిసి 1 మెడికొండ.రాధాకృష్ణ,వి.ఎ.ఎ ఎం.బ్రహ్మయ్య, మార్కెటింగ్ శాఖ ప్రతినిధి పి.శ్రీనివాసులు,రైతులు పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లా కలెక్టర్ ను కలిసి వివిధ ప్రజా సమస్యల చర్చించిన టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్

**చిత్తూరు జిల్లాలో, చిత్తూరు పట్టణంలో పెట్రేగిపోతున్న లాటరీ మాఫియా, మరియు గంజాయి మాఫియాని ఉక్కుపాదంతో అయచివేయాలి.**

**చిత్తూరు టు అరగొండ రోడ్డు మరమ్మత్తులు మరియు పునర్నిర్మానం చేయాలి**






**చిత్తూరు, పెన్ పవర్ అక్టోబర్ 08**

చిత్తూరు జిల్లా కలెక్టర్ ను కలిసి వివిధ ప్రజా సమస్యల చర్చించిన టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్. పూతలపట్టు నియోజవర్గంలో ఐదు మండలాల్లోని దళిత గ్రామాలకు అన్ని వసతులు కల్పించాలి, చిత్తూరు టు అరగొండ రోడ్లను మరమ్మత్తులు చేయాలి, లాటరీ మాఫియా మరియు గంజాయి మాఫియాని ఉక్కుపాదంతో అయచివేయాలిని కోరారు. ఇందులో భాగంగా చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, తవణంపల్లి మండలం, అరగొండ పంచాయతీ, చేరాల దళితువాడ ప్రజలకు ఇంటి పట్టాలు ఇవ్వాలి. తవనంపల్లి మండలం దొమ్మరపల్లి జొన్న గురుకుల గ్రామం, దొమ్మరపల్లి లో ఉన్నటువంటి ప్రజలకు ఇంటి పట్టాలు ఇవ్వాలి. వెంగంపల్లి గ్రామానికి చెందిన , రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గిరిబాబు కుటుంబాన్ని ఆదుకుని, కుటుంబ సభ్యులకి రెండు ఎకరాల భూమి పిల్లలకి విద్యని కల్పించాలి. పూతలపట్టు నియోజకవర్గం లో ప్రతి దళిత వాడలో స్మశానానికి దారి సమస్య పరిష్కరించి దారి ఏర్పాటు చేయాలి. ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలి. పూతలపట్టు నియోజకవర్గం లోని అన్ని మండలాలలో ప్రతి గ్రామంలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ జిల్లా కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో తవణంపల్లి మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మధు కుమార్ మరియు ధరణి ప్రకాష్ పాల్గొన్నారు.

## నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే

# ప్రత్యేక రాయితీలు..నిధులు ఇవ్వాలి..

**గిద్దలూరు నియోజకవర్గంలో వెలుగొండ ప్రాజెక్టు నీళ్ళు.. ప్రతి ఎకరాకు నీరు పారాలి... ప్రతి రైతు మొహంలో చిరు నవ్వు చూడాలనలేదని నా కొరిక**

**నియోజవర్గంలో ఎక్కువగా ఫేక్ పత్రాలతో పెంషన్ల ను పొందుతున్నారు దర్యాప్తు చేయాలి**

**గిద్దలూరు ఎమ్మెల్యే ముతుముల ఆశోక్ రెడ్డి**

**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 8**



ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో స్వర్ణాంధ్రట2047 లక్ష్య సాధన రివ్యూ సమావేశంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి . స్వపక్షం ఎమ్మెల్యే అయిన విపక్షం ఎమ్మెల్యే వలే తన ప్రాంత సమస్యలపై గళమెత్తి తన వాణిని ఘనంగా వినిపించారు ఎన్నోఏండ్లుగా ఎదురుకొంటున్న పలు సమస్యలను సభ దృష్టి కి తీసుకెళ్లి పరిస్కారం చూపాలని అధికారుల అనధికారుల నిలదీశారు తన ప్రసంగం కొనసాగిస్తూ ప్రకాశం జిల్లాలో అత్యధికంగా వెనుక బడిన నియోజకవర్గం గిద్దలూరు యని నియోజకవర్గం పై ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపించాలని డిమాండ్ ను సమావేశం ముందుచారు. గిద్దలూరు లో జిల్లా ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని. మా ప్రాంత ప్రజలు ఎద్దైన ప్రమాద జరుగు తే వందల కిలో మీటర్ల దూరంలో ఉన్న కర్నూలు గుంటూరు ఒంగోలు ఆసుపత్రులకు వెళ్ళాల్సిన పరిస్థితులు లన్నారు. మార్కాపురంలో మెడికల్ కాలేజి ఉంది.. అక్కడ జిల్లా ఆసుపత్రి అవసరం లేదు.. మార్కాపురం జిల్లా ఆసుపత్రిని గిద్దలూరుకు మార్చాలన్నారు. ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే వ్యవసాయం రంగం, విద్య రంగం అవసరం.. కానీ గిద్దలూరు నియోజకవర్గంలో ప్రస్తుత పరిస్థితులు అందుకు దూరంగా ఉన్నాయన్నారు

గిద్దలూరు నియోజకవర్గంలో వెలుగొండ ప్రాజెక్టు నీళ్ళు.. ప్రతి ఎకరాకు నీరు పారాలి... ప్రతి రైతు మొహంలో చిరు నవ్వు చూడాలనలేదని నా కొరిక అని ఆవేశంతో చెప్పారు.. రైతు బాగంటే నే ఆ కుటుంబం ఆ ఊరు .. మన దేశం బాగుంటుందన్నారు. నియోజకవర్గంలో ఎక్కువ మంది సైనికులు ఉన్నారని.. వాళ్లు ఈ దేశ సేవలో పరితపిస్తున్నారు.. అలాంటి సైనికుల పిల్లలకు సైనిక స్కూల్



గిద్దలూరులో ఏర్పాటు చేయాలనీ ఎంపీ మాగుంట ను ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అడిగిన సైనిక స్కూల్ ప్రశ్నకు ఎంపీ మాగుంట బదులిస్తూ.. గిద్దలూరులో సొంత నిధులతో ప్రైవేట్ స్కూల్ ఏర్పాటు చేయుటకు ముందుకు వచ్చారు ఎంపీ మాగుంట సొంత నిధులతో గిద్దలూరు నియోజకవర్గంలో స్కూల్ ఏర్పాటు చేయుటకు ముందు రావటంతో ఎంపీ మాగుంట కు అశోక్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు నియోజకవర్గంలో ఎన్ ఆర్ జె సి పనులలో క్రియేట్ అయ్యే మెటిరియల్ కాంపొనెంట్ నిధులను నియోజకవర్గంలో కేటాయించాలన్నారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ప్రత్యేక రాయితీలు.. నిధులు ఇవ్వాలన్నారు గిద్దలూరుని వెనుక బడిన నియోజకవర్గంగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని కోరారు . పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందలంటే స్పేషల్ ఇన్సంటిస్ ప్రకటిస్తే.. పెట్టుబడుదారులు ముందుకు వస్తారని.ఆదిశగా ప్రభుత్వం అడుగులు వేయాలన్నారు. గత జల జీవన్ పథకంలో గత ప్రభుత్వ కాంట్రాక్టర్స్ పనులు చేయకుండా వెళ్లారని టెండర్స్ పనులు పూర్తి చేయలేదని ఆరోపించారు. తాగు నీటి సమస్య అదొాక కారణంగా ఉంది.. అవసరం అయితే పాత టెండర్స్ ను క్యాన్సిల్ చేయాలన్నారు. గత ప్రభుత్వంలో గిద్దలూరు నియోజకవర్గంలో వికలాంగుల పెంషన్ల లో భారిగా అవినీతి జరిగిందని.. అధికారులు వెంటనే దర్యాప్తు చేసి నిజమైన అర్హులకు పింఛన్లు అందించాలన్నారు. నియోజవర్గంలో ఎక్కువగా ఫేక్ పత్రాలతో ఫించన్లు తీసుకుంటున్నారని ఎవరైతే అక్రమాలకు పాల్పడారొ అధికారులు వారిపై చట్ట రిత్యా చర్యలు తీసుకొని నిజమైన అర్హులకు న్యాయంచేయాలని కోరారు.

# సాంకేతిక పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి

**వలేటివారిపాలెం పెన్ పవర్ అక్టోబర్ 8**



ప్రతి రైతు సాంకేతిక పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి ఎం హేమంత్ భరత్ కుమార్ అన్నారు . మంగళవారం పోలినేనిచెరువు మరియు చండి గ్రామాల్లోని రైతు సేవ కేంద్రం లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ సాంకేతిక సమాచారాన్ని వ్యవసాయ అధికారుల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ వారి సలహాలు పాటించకుండా విచ్చలవిడిగా ఎరువులు, పురుగుమందులు వాడటం వల్ల వ్యవసాయంలో సాగు ఖర్చు పెరిగి అలాగే మిత్ర పురుగులు నశించి పంటలు దిగుబడులు తగ్గిపోయే అవకాశం ఉందన్నారు. రైతులు దీని దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ శాఖ వారి సలహాలు సూచనలు తీసుకోవాలని తెలిపారు . రసాయన ఎరువులు క్రమేపి తగ్గించి సేంద్రియ ఎరువుల వాడుకోవాలన్నారు. నానో యూరియా మరియు నానో డిఏపి వాటి వాడకం గురించి వివరించారు. పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ పులి వంశీ మాట్లాడుతూ పశు బీమా పథకం గురించి వివరించారు. ఒక గేదెకు, ఆవుకు , నాటు పశువులకు 15000 , జాతి పశువులకు 30,000 భీమా లభిస్తుంది చెప్పారు . రైతులు రూ. 400 కట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలినేనిచేరువు గ్రామ సర్పంచ్ యాళ్ళ సుబ్బరాజ్యం గ్రామ వ్యవసాయ సహాయకులు సిహెచ్ రవీంద్ర మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నిరుపేద రైతులకు అన్యాయం తలపెడితే సహించం

**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 8:**

కందుకూరు నియోజకవర్గంలో నిరుపేద రైతులకు అన్యాయం తల పెడితే సహించబోమని వైసిపి నాయకులు ఇంటూరి హరిబాబు, గంగవరపు వెంకటరావు, తొట్టెంపూడి శ్రీనివాసులు, ఇంటూరి మాధవరావు, కుమ్మర బ్రహ్మయ్య, కూనం రామకృష్ణారెడ్డి తదితరులు మంగళవారం సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి లేని నిరుపేద రైతులకు 20 ఏళ్ళ క్రితం, అంతకు ముందు ఇచ్చిన పట్టాలను ఇప్పటి రెవెన్యూ అధికారులు వెరిఫికేషన్ పేరుతో రిజెక్ట్ చేస్తూ పై అధికారులకు నివేదికలు పంపిస్తున్నారు. ఈ తతంగంలో అధికార పార్టీ నాయకుల కుట్ర దాగి ఉందని స్పష్టమవుతున్నది అని అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో తమకు అనుకూలంగా లేనీ పేద వర్గాలను వేధించడం కోసం పట్టాల వెరిఫికేషన్ ప్రక్రియ చేపట్టారన్నది వాస్తవం అని అన్నారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా పట్టాల వెరిఫికేషన్ పేరుతో తమకు అనుకూలం కాని నిరుపేద రైతులను ఆర్థికంగా దెబ్బ కొట్టడం కోసం అధికార పార్టీ నాయకులు నడిపిస్తున్న వ్యవహారాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది అని అన్నారు. అసైన్మెంట్ పట్టాలు పొంది 20 ఏళ్ళకు పైగా భూములను సాగు చేసుకుంటున్న పేద రైతులకు శాశ్వత భూహక్కు కల్పించాలన్న లక్ష్యంతో గత ప్రభుత్వం 596 జీవో తెచ్చింది అన్నారు. దాని ప్రకారం కందుకూరు నియోజకవర్గంలో అన్ని గ్రామాలలోని రికార్డులను అప్పటి అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ఫ్రీ హోల్డ్ పట్టాలుగా నిర్ధారించి నోటిఫై చేయడం జరిగింది. కానీ ఇప్పుడు వాటినే రీవెరిఫికేషన్ పేరుతో కనీసం రెండు ఆధారాలైనా చూపించాలంటూ అధికారులు మౌఖిక ఆదేశాలు జారీ చేయడం విడ్డూరంగానూ.. వింతగాను ఉంది అన్నారు. రాజకీయ ఒత్తిళ్లకు అనుగుణంగా ఫ్రీ హోల్డ్ పట్టాలను రద్దు చేయడానికి అనుకూలంగా రికార్డులను తయారు చేస్తున్నారు. దీనివల్ల కందుకూరు నియోజకవర్గంలో సుమారు 3 వేల ఎకరాలకు ఫ్రీ హోల్డ్ రైట్స్ పొందిన పేద రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఏర్పడింది అని అన్నారు. ఆ భూమీ్మద నిరుపేదలు శాశ్వత యాజమాన్యపు హక్కులను కోల్పోతారు. రాజకీయాలకతీతంగా నిరుపేదలందరూ లబ్ధి పొందాలన్న లక్ష్యంతో గత ప్రభుత్వం 596 జీవో ను జారీ చేస్తే.. రాజకీయ కక్షసాధింపుకు దానినే వాడుకోవాలని ఇప్పటి నాయకులు కుట్ర పన్నడం సహించరాని విషయం అన్నారు. కొందరు నాయకుల మెప్పు పొందడం కోసం అధికారులు వింత పోకడలతో అరాచకాలకు తెర తీస్తున్నారు అని అన్నారు.. దీన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం అని అవసరమైతే న్యాయస్థానం తలుపులు తట్టి రైతుల పక్షాన పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని.. అటువంటి పరిస్థితులు తలెత్తకుండా సమస్యను సామరస్యంగా, రైతాంగానికి మేలు జరిగేలా నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.

# సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో నిలిచిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ

**బిజెపి సీనియర్ నాయకులు, ప్రముఖ సీనియర్ న్యాయవాది బండా రుపల్లి హేమంత్**



**చీరాల, అక్టోబర్ 08, పెన్ పవర్**

దేశ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి, ప్రధానమంత్రిగా విశేష కృషి చేస్తున్న నరేంద్ర మోడీ ప్రజల గుండెల్లో నిలిచారని, బిజెపి సీనియర్ నాయకులు, ప్రముఖ సీనియర్ న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్ అన్నారు. హర్యానా, జమ్మూ కాశ్మీర్ తది తర రాష్ట్రాల ఎన్నికల ఫలితా లలో, బిజెపి విజయం సాధించటం పట్ల, చీరాల గడియార స్తంభం సెంటర్లో, బిజెపి నాయకులు సంబరాలు చేసుకున్నారు. స్వీట్లు పంచి పెడుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ ,ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం పట్ల, దేశ ప్రజలు మరోసారి విశ్వాసం ప్రదర్శించా రన్నారు. హర్యానా రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ, మూడోసారి అధికారంలోకి రావడం, ఆ రాష్ట్ర ప్రజలకు భారతీయ జనతా పార్టీ పై, ఉన్న విశ్వాసానికి నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా, ప్రజలకు నీతివంతమైన పాలన అందిం చినందుకు, ప్రజలు మూడోసా రి గెలిపించి హ్యాట్రిక్ విజయా న్ని అందించారన్నారు. ప్రతిపక్ష పార్టీలు, ఎన్ని రకాలుగా ప్రజల ను మభ్యపెట్టినా, ప్రజలు మా త్రం భారతీయ జనతా పార్టీ వైపే ఉన్నారన్నారు.జమ్ము కాశ్మీర్ ఎన్నికల్లో ఆర్టికల్ 370 తర్వాత, జరిగిన ప్రజాస్వామ్య ఎన్నికలలో, భారతీయ జనతా పార్టీ గణనీయమైన ఓటు శా తం సాధించిందని, ప్రధాన ప్రతి పక్ష పార్టీగా రాబోయే రోజుల లో, అధికారం కైవసం చేసుకు నే దిశగా, జమ్ము కాశ్మీర్ లో భారతీయ జనతా పార్టీ ఎదు గుతుందని ధీమా వ్యక్తం చేశా రు. దేశ ప్రజలు భారతీయ జనతా పార్టీ ఆదరిస్తున్నారని, ఎక్కడ ఎన్నికలు జరిగినా, భారతీయ జనతా పార్టీ విజ యాన్ని ఎవరూ అడ్డుకోలేరని, రాబోవు రోజుల్లో తెలుగు రాష్ట్రంలో కూడా, భారతీయ జనతా పార్టీ జెండాను ఎగరే స్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అరవపల్లి కుమార్, మేడికొండ భరణీ రావు, నాగేశ్వరరావు తదితర బిజెపి చీరాల నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.